19-04-2025
శనివారం
మల్కాజిగిరి

jayabherinews

JAYABHERIDAILY.COM
తెలుగు దినపత్రిక
ప్రభాత
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
సంపుటి : 02 | సంచిక : 208 | పేజీలు : 8 | వెల : 4
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి



ఈ ఒప్పందం ప్రకారం హైదరాబాద్ సమీపంలోని రుద్రారంలో టీటీడీఐ సర్జ్ అరెస్టర్స్ తయారీ ఫ్యాక్టరీని ఏర్పాటు చేస్తుంది. వీటితో పాటు పవర్ ట్రాన్స్ఫార్మర్స్, డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ఫార్మర్స్, గ్యాస్ ఇన్సులేటెడ్ స్విచ్‌గేర్ (జీఐఎస్) తయారీ సామర్థ్యాన్ని విస్తరించడానికి ఇప్పటికే అక్కడ ఉన్న ఫ్యాక్టరీలను అప్‌గ్రేడ్ చేయనుంది. ఈ ప్రాజెక్ట్ కు రూ. 562 కోట్ల పెట్టుబడులు పెట్టనున్నారు. అత్యాధునిక టెక్నాలజీని ఉపయోగించే ఈ కొత్త ఫ్యాక్టరీ విద్యుత్ రంగంలో పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చడంతో పాటు ఉద్యోగ అవకాశాలను కల్పిస్తుంది. రుద్రారంలో ఇప్పటికే రెండు ఫ్యాక్టరీలను విజయవంతంగా నిర్వహిస్తున్న టీటీడీఐ, ఈ కొత్త పెట్టుబడితో మూడో ఫ్యాక్టరీ నెలకొల్పనుంది.

# రుద్రారంలో తోషిబా కొత్త ఫ్యాక్టరీ

## రూ.562 కోట్ల పెట్టుబడులకు ఒప్పందం

**జయభేరి, టోక్యో :**

తోషిబా కార్పొరేషన్ యొక్క అనుబంధ సంస్థ టీటీడీఐ (ట్రాన్స్‌మిషన్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్స్ ఇండియా) తెలంగాణ ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు ముందుకొచ్చాయి. విద్యుత్ సరఫరా, పంపిణీ రంగంలో పెట్టుబడులు, ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వంతో ఒప్పందం (ఎంవోయూ) కుదుర్చుకుంది. ఈ ఒప్పందం ప్రకారం హైదరాబాద్ సమీపంలోని రుద్రారంలో టీటీడీఐ సర్జ్ అరెస్టర్స్ తయారీ ఫ్యాక్టరీని ఏర్పాటు చేస్తుంది. వీటితో పాటు పవర్ ట్రాన్స్ఫార్మర్స్, డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ఫార్మర్స్, గ్యాస్ ఇన్సులేటెడ్ స్విచ్‌గేర్ (జీఐఎస్) తయారీ సామర్థ్యాన్ని విస్తరించడానికి ఇప్పటికే అక్కడ ఉన్న ఫ్యాక్టరీలను అప్‌గ్రేడ్ చేయనుంది. ఈ ప్రాజెక్ట్ కు రూ. 562 కోట్ల పెట్టుబడులు పెట్టనున్నారు. అత్యాధునిక టెక్నాలజీని ఉపయోగించే ఈ కొత్త ఫ్యాక్టరీ విద్యుత్ రంగంలో పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చడంతో పాటు ఉద్యోగ అవకాశాలను కల్పిస్తుంది. రుద్రారంలో ఇప్పటికే రెండు

...మిగతాది 2 లో

# ఎలాన్ మస్క్‌తో మోడీ టెలిఫోన్ సంభాషణ




- **టెస్లా, స్పేస్ ఎక్స్ సిఇఒ ఎలాన్ మస్క్‌తో ప్రధాని మోడీ టెలిఫోన్ సంభాషణ**
- **టెక్నాలజీ, సృజన రంగాల్లో సహకారానికి గల అవకాశాలను మేము చర్చించాం: మోడీ**

**జయభేరి, న్యూఢిల్లీ, ఏప్రిల్ 18 :**

ప్రధాని నరేంద్ర మోడీ శుక్రవారం ప్రపంచ కుబేరుడు, టెస్లా, స్పేస్ ఎక్స్ సిఇఒ ఎలాన్ మస్క్‌తో టెలిఫోన్ సంభాషణ జరిపారు. టెక్నాలజీ, సృజన రంగాల్లో భారత్, అమెరికా మధ్య సహకారం పటిష్ఠతలో పరస్పర ఆసక్తిని ఉభయులూ పునరుద్ఘాటించారు. భారతీయ విద్యుత్ వాహన

...మిగతాది 2 లో

# పిల్లల బాధ తట్టుకోలేక...



- **అరుదైన వ్యాధితో బాధపడుతున్న తల్లి, ఇద్దరు కుమారులు**
- **పిల్లల్ని వేటకొడవలితో నరికి, భవనం పైనుంచి దూకి ఆత్మహత్య**
- **హైదరాబాద్ గాజులరామారంలో హృదయవిదారకమైన ఘటన**

**- జయభేరి, హైదరాబాద్, ఏప్రిల్ 18 :**

హైదరాబాద్‌కు సమీపంలోని గాజుల రామారంలో ఘోరమైన ఘటన వెలుగు లోకి వచ్చింది. ఓ తల్లి తన ఇద్దరు పిల్లల్ని గొంతుకోసి హత్య చేసింది. తర్వాత తను కూడా ఆత్మహత్య చేసుకుంది. గురువారం జరిగిన ఈ దుర్ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనం కలిగించింది. ఖమ్మం జిల్లా సత్తుపల్లి పరిధిలోని చోడవరం వాసి వెంకటేశ్వరరెడ్డి కుటుంబంతో కలిసి బాలాజీ లేఅవుట్ లో ఉంటున్నారు. ఆయనకుభార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు.

...మిగతాది 2 లో

# ద్రవిడ గడ్డపై బీజేపీ జెండా ఎగరనుందా..?



# అదనపు కలెక్టర్ స్థాయి అధికారికి బాధ్యత

- **ఇందిరా డెయిరీ గేదెల కొనుగోలు పారదర్శకంగా జరగాలి**
- **చెరువులు, పర్యాటక అభివృద్ధి పనులకు వెంటనే టెండర్లు పిలవండి**
- **అధికారుల సమీక్ష సమావేశాల్లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం**

**జయభేరి, మధిర :**

మధిర నియోజకవర్గానికి ఇందిర కోపరేటివ్ డెయిరీ ప్రతిష్టాత్మక పథకం, ఈ పథకం కింద కీలకమైన గేదెల కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా జరగాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అధికారులను ఆదేశించారు. గురువారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో మధి ర నియోజకవర్గానికి

...మిగతాది 2 లో

# ఆ గిరిజనుల మోముల్లో ఆనందం..!

- **డబ్బుంటే చాలదు..**
- **కష్టం చూసి స్పందించే మనసుండాలి..**
- **మళ్ళీ పెద్ద మనసు చాటుకున్న పవన్ కళ్యాణ్..**



**జయభేరి, విజయవాడ, ఏప్రిల్ 18 :**

ఇటీవల డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ' అడవి తల్లి బాట ' కార్యక్రమంలో భాగంగా అల్లూరి జిల్లాలో పర్యటించారు. డుంబ్రిగూడ మండలం పెద్దపాడు గ్రామానికి వెళ్లారు. ఆ గ్రామస్తుల రోడ్డు కష్టాలు తీర్చేందుకు అక్కడ రహదారి పనులకు శంకుస్థాపన చేశారు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్. ఆ గ్రామస్తులతో మాట్లాడారు వారి కష్టాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సమయంలోనే.. పవన్ కళ్యాణ్ గిరిజనుల ఆ కష్టాన్ని చూసి చలించిపోయారు. వాళ్లంతా అమాయక ఆదివాసీలు.. కనీస సౌకర్యాలు వాళ్లకు ఆమడ దూరం.. రహదారుల మాట దేవుడు ఎరుగు.. కనీసం కాలికి చెప్పులు కూడా వేసుకోలేని దుస్థితి వారిది. ఎందుకంటే వారికి ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమే. పోనీ ఎలాగోలా చెప్పులు కొనుగోలు చేసి వేసుకున్నా.. అక్కడ రోడ్డు సదుపాయం లేక కొండల గుట్టలు దిగే సమయంలో రెండు రోజులకే తెగి మూలన పడిపోతాయి. దీంతో అలాగే నగ్నకాళ్ళతో రాళ్లు రప్పలపై నుంచి కిలోమీటర్ల మేర ప్రయాణం చేస్తూ ఉంటారు. కాలినడకన ప్రతిరోజు ప్రయాణించడం జీవితంలో వారికి ఒక భాగం అయిపోయింది. అయితే పవన్ కళ్యాణ్ ఆ గ్రామానికి వెళ్ళగానే.. పాంగి మిత్తు అనే వృద్ధురాలు ఎదురెళ్లి సాదర స్వాగతం పలికింది. ఆమె వెనుక మరింత మంది వెళ్లి దింసా నృత్యాలు

...మిగతాది 2 లో

# నీలాంబరి షో రూమ్ ప్రారంభం



**జయభేరి, కాప్రా :**

అందాల నటి సంయుక్త మీనన్, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి నగరంలో సందడి చేశారు. డా. ఏఎస్ రావు నగర్ సాకేత్ మెయిన్ రోడ్, భవానినగర్ లో ఏర్పాటు చేసిన నీలాంబరి సిల్క్స తొలి షోరూమ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చేతితో నేసిన పట్టు చీరల

...మిగతాది 2 లో

▶▶ మొదటిపేజీ తరువాయి

## రుద్రారంలో తోషిబా కొత్త ఫ్యాక్టరీ

ఫ్యాక్టరీలను విజయవంతంగా నిర్వహిస్తున్న టీటీడీఐ, ఈ కొత్త పెట్టుబడితో మూడో ఫ్యాక్టరీ నెలకొల్పనుంది. ప్రస్తుతం ఉన్న ఫ్యాక్టరీల సామర్థ్యాన్ని విస్తరించనుంది. టోక్యోలో జరిగిన ఉన్నత స్థాయి సమావేశంలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సమక్షంలో తోషిబా కార్పొరేషన్ ఎనర్జీ బిజినెస్ డైరెక్టర్ హిరోషి కనెటా, రాష్ట్ర ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ జయేష్ రంజన్, టీటీడీఐ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ హిరోషి ఫురుటా ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఆర్థిక పరివర్తనలో దేశంలోనే తెలంగాణ ముందు వరుసలో ఉందని అన్నారు. పరిశ్రమల భాగస్వామ్యాలు, వ్యూహాత్మక సహకారాలతో అన్ని రంగాల్లో ప్రపంచ పెట్టుబడిదారులను ఆకర్షిస్తోందని అన్నారు. కొత్త పెట్టుబడులకు తోషిబా చేసుకున్న ఒప్పందం పారిశ్రామిక రంగంలో కొత్త ఉత్సాహమిస్తుందని అన్నారు. టీటీడీఐ చైర్మన్ హిరోషి ఫురుటా తెలంగాణ ప్రభుత్వం అనుసరిస్తున్న పారిశ్రామిక విధానాలు తమను ఆకట్టుకున్నాయన్నారు. కొత్త ఆవిష్కరణల పట్ల ప్రభుత్వానికి ఉన్న నిబద్ధత తెలంగాణను పెట్టుబడుల గమస్థానంగా మార్చుతున్నాయని అన్నారు. తెలంగాణ ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు ఉత్సాహంతో ఉన్నట్లు చెప్పారు.

## ఎలాన్ మస్క్‌తో మోడీ.. సంభాషణ

విపణిలో ప్రవేశానికి టెస్లా అవకాశాలను అన్వేషిస్తున్నట్లు భావిస్తున్న సమయంలో ఉభయుల మధ్య టెలిఫోన్ సంభాషణ చోటు చేసుకున్నది. ఈ సంవత్సరం మొదట్లో వాషింగ్టన్ డిసిలో తమ గత సమావేశం నేపథ్యంలో ఉభయులూ విస్తృత శ్రేణి అంశాలపై చర్చించారు. తాము వివిధ అంశాలపై చర్చించినట్లు మస్క్‌తో సంభాషణ అనంతరం ప్రధాని మోడీ 'ఎక్స్' పోస్ట్‌లో తెలియజేశారు. 'ఎలాన్ మస్క్‌తో మాట్లాడాను. ఈ ఏడాది మొదట్లో వాషింగ్టన్ డిసిలో మా భేటీలో ప్రస్తావించిన విషయాలు సహా వివిధ అంశాల గురించి చర్చించాను. టెక్నాలజీ, సృజన రంగాల్లో సహకారానికి గల అపార అవకాశాలను మేము చర్చించాం' అని ఆయన తెలిపారు. 'ఆ రంగాల్లో యుఎస్‌తో మా భాగస్వామ్యాలను ముందుకు తీసుకుపోవడానికి భారత్ నిబద్ధమై ఉంది' అని మోడీ తెలియజేశారు. ప్రధాని మోడీ గత ఫిబ్రవరిలో తన రెండు రోజుల యుఎస్ పర్యటనలో ఎలాన్ మస్క్‌తో భేటీ అయ్యారు. ఆయన తన ముగ్గురు పిల్లలు ఎక్స్, స్ట్రైడర్, అజూరెలతో కలసి మోడీని కలుసుకున్నారు. ఆ సమావేశంలో ప్రధాని మోడీకి మస్క్ ఒక స్టార్‌షిప్ షట్కోణ ఉష్ణకవచ రేకును కానుకగా ఇచ్చారు. రానున్న మాసాల్లో ముంబయి సమీపంలో ఒక రేవుకు కొన్ని వేల కార్లను నౌకారవాణా చేయడం ద్వారా భారతీయ విపణిలోకి ప్రవేశించేందుకు టెస్లా సన్నద్ధం అవుతున్నట్లు సమాచారం. బ్లూమ్‌బెర్ నివేదిక ప్రకారం, ఈ ఏడాది మూడవ త్రైమాసికంలో ముంబయి, ఢిల్లీ, బెంగళూరులలో తమ అమ్మకాలు ప్రారంభించాలని టెస్లా యోచిస్తోంది.

## పిల్లల బాధ తట్టుకోలేక...

భార్య పేరు తేజస్విని, పెద్ద కుమారుడు పేరు ఆశిష్ వయసు ఏడేళ్లు. రెండో కొడుకు పేరు హర్షిత్ రెడ్డి వయసు ఐదేళ్లు. వెంకటేశ్వరరెడ్డి ఓ పరిశ్రమలో పని చేస్తున్నాడు. గురువారం మధ్యాహ్నం మూడున్నరకు భార్య తేజస్విని అపార్ట్మెంట్ పై నుంచి దూకేసింది. స్థానికులు వెళ్లి చూడగా చనిపోయి ఉంది. విషయాన్ని భర్తకు తెలియజేశారు. అతను వచ్చేలోపు పోలీసులకు కూడా సమాచారం ఇచ్చారు. తేజస్విని ఆత్మహత్య చేసుకున్న తర్వాత వారి ఇంట్లో తలుపు తీసి ఉండటాన్ని స్థానికులు గమనించారు. అక్కడకు వెళ్లి చూస్తే వంట గదిలో ఇద్దరు పిల్లలు రక్తపు మడుగులో పడి ఉన్నారు. కంగారుపడ్డ స్థానికులు వెంటనే ఆ పిల్లల్ని ఆసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే వారిద్దరు మృతి చెందినట్టు వైద్యులు తెలిపారు. తల్లే ఇద్దరి పిల్లల్ని చంపేసి తర్వాతను ఆత్మహత్య చేసుకున్నట్టు అక్కడి పరిస్థితులు చూసి నిర్ధారించారు. స్పాట్‌కు చేరుకున్న పోలీసులు వివరాలు తీసుకున్నారు. మృతదేహాలను పోస్టుమార్టానికి పంపించారు. కేసుల విచారణలో భాగంగా ఆ ఇంట్లో తనిఖీలు చేపట్టారు పోలీసులు. వాళ్లకు ఓ కీలకమైన 8 పేజీల లేఖ దొరికినట్టు సమాచారం. ఆ లేఖలో తన బాధను తేజస్విని వివరించారు. తనకు పిచ్చి లేదని కానీ పిల్లల బాధను చూస్తే తట్టుకోలేకపోతున్నట్టు చెప్పుకొచ్చారు. పిల్లలకు రెండు గంటలకోసారి కంటిలో మందులు వేయాలని లేకు బాధతో అల్లాడిపోతారని తెలిపారు. తల్లిగా అలాంటివి చూసి తట్టుకోలేకపోతున్నాని అన్నారు. దీనికి తోడు అంతా పిచ్చిదీ అంటూ ఉంటే మనసుకు కష్టంగా ఉందని ఆ లేఖలో రాసి పెట్టుకుంది.

## నీలాంబరి షో రూమ్ ప్రారంభం

కాలానుగుణంగా ఆకర్షణను కలిగి ఉంటాయని అన్నారు. 'పట్టు చీరలు ప్రతి స్త్రీ వార్డ్‌రోబ్లో ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉంటాయి, వేడుకల కోసం, వ్యక్తిగతంగా సాంప్రదాయ చీరలను ధరించడం ఇష్టపడతానన్నారు. ఈ సందర్భగా నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు వ్యాపార రంగంలో రాణించాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా నీలాంబరి సిల్క్స్ వ్యవస్థాపకుడు బొజ్జా పురుషోత్తం మాట్లాడుతూ.. 'స్వచ్ఛమైన చేనేత పట్టు పరిశ్రమలో 25 సంవత్సరాల అనుభవం మాది. ఆ అనుభవంతోనే ఎల్లప్పుడూ నాణ్యత, ప్రామాణికత వైవిధ్యంపైనే దృష్టికేంద్రీకరించాం. మనదేశ చారిత్రక, సాంస్కృతిక, సంప్రదాయాలను పరిరక్షించడంలో తమ బ్రాండ్ నిబద్ధతను కలిగి ఉందని. కంచి, బనారస్, పైథాని, గద్వాల్, మంగళగిరి, వెంకటగిరి నారాయణపేట పట్టు చీరల అద్భుతమైన శ్రేణిని అందుబాటులో ఉంటాయన్నారు. ఈ సందర్భంగా అందాల తార సంయుక్త మీనన్ కళ్ల ముందు కనపడడంతో అభిమానుల ఆనందం అవధులు దాటింది. హర్షధ్వానాలతో, కేరింతలతో ఆమెకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో BRS పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆ గిరిజనుల మోముల్లో ఆనందం..!

డబ్బు వాయిద్యాలతో డిప్యూటీ సీఎం సార్ కు గ్రాండ్ వెల్కమ్ చెప్పారు. అదే సమయంలో పాంగి మిత్తుతోపాటు అక్కడ గిరిజన ఆడబిడ్డలు, వృద్ధులు, పిల్లలు ఎటువంటి పాదరక్షలు ధరించకుండా ఉండడాన్ని గమనించారు డిప్యూటీ సీఎం. కళ్ళరా చూసి.. సర్వే చేయించి.. ఆ సమయంలో అక్కడ రోడ్లు సక్రమంగా లేకపోవడంతో పాటు ఎక్కడెక్కడ ముళ్ళు రాళ్ళు ఉండడాన్ని గుర్తించారు. అటువంటి రహదారుల్లో కనీసం కాలికి చెప్పులు లేకుండా గిరిజనులు నడుస్తున్న తీరును చూసి చలించి పోయారు డిప్యూటీ సీఎం. వారిలో కొందరికి చెప్పులు కొనుక్కునే స్తోమత కూడా తెలుసుకున్నారు. దీంతో వెంటనే స్థానికంగా ఉన్న ఉపాధి హామీ సిబ్బందితో చెప్పి ఆ గ్రామంలో మొత్తం ఎంతమంది ఉంటారు అని ఆరా తీయించారు. వారందరికీ కాళ్లకు చెప్పులు ఏ సైజు అవసరమో సర్వే చేయించారు. గ్రామంలో ఉన్న 345 మందికి పాదరక్షలు అందజేశారు. దీంతో ఆ కొత్త చెప్పులు వేసుకుని చిరునవ్వులు చిందిస్తున్నారు అడవి బిడ్డలు. మా మంచి సారు.. చెప్పులు పంపారు... అంటూ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఏడాది ఉగాది పండుగ సందర్భంగా పిఠాపురం నియోజకవర్గంలోనూ పదివేల మంది మహిళలకు చీరల పంపిణీ చేశారు పవన్ కళ్యాణ్. ఇప్పుడు అడవి బిడ్డలకు పాదరక్షల పంపిణీ చేయడం పవన్ కళ్యాణ్ దాత గుణానికి నిదర్శనం అనే చర్చ జరుగుతుంది.

## కలలో దొంగలు కనిపించారు

■ నిజంగానే ఇంటికి కన్నం వేసారు

✍ జయభేరి, మేడ్చల్:

జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని దమ్మాయిగూడ వివిఎస్ హోమ్స్ లో విచిత్రమైన చోరీ జరిగింది. ఇంటి యజమానురాలికి ఇంట్లో దొంగలు పడ్డాటు కల తీరా చూస్తే నిజంగానే దొంగలు పడ్డారు. దొంగతనం అనేది తెలియకుండా జరిగే ఒక ప్రక్రియనే కాకపోతే చిత్రం ఏంటంటే దమ్మైగూడ మున్సిపాలిటీలో నివాసం ఉండే ఒక జంట తన భర్తకు ఢిల్లీకి ట్రాన్స్ఫర్ అయితే కొంతకాలంగా భార్య ఒకటే ఇంట్లో ఉంటున్నా నేపథ్యంలో తన భర్త దగ్గరికి వెళ్లాలని ఈ నెల 8 తారీఖున ఢిల్లీకి తన భర్త దగ్గరికి వెళ్ళింది అదేంటో చోద్యం కాకపోతే తను ఢిల్లీకి వెళ్లిన తర్వాత తన కలలో ఇంట్లో దొంగతనం జరిగిందని కల రావడంతో తను భయ బ్రాంతులకు లోనై కాలనీ ప్రెసిడెంట్ విలియమ్స్ ఫోన్ చేయగా తను ఇంటి దగ్గరికి వెళ్లి చూడగా దాన్ని చెప్పింది నిజమే అని నిజంగానే దొంగతనం జరిగిన ఆనవాళ్లు కనిపిస్తున్నాయి మేడం అని చెప్పడంతో ఆశ్చర్యానికి లోనయ్యారు ఇంటి యజమాని మరియు కాలనీవాసులు. ఈ విషయాన్ని కాలనీ ప్రెసిడెంట్ వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సంఘటన కాలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. ఇంటి యజమాని చెప్పిన వివరాల ప్రకారం ఇంట్లో నాలుగు తులాల బంగారం 30 తులాల వెండి 15 వేల నగదు ఉన్నట్లు ఆ వస్తువులు నగదు పోయినట్లుగా పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.

# ద్రవిడ గడ్డపై బీజేపీ జెండా ఎగరనుందా..?

**డీఎంకే ను ఢీకొట్టేది ఎవరు..? పొత్తులు విజయాన్ని అందించగలుగుతాయా..? కూటములు కుటిలపన్నాగాలు గెలుపును అందిస్తాయా..?**



✍ జయభేరి, హైదరాబాద్ :

తమిళ రాష్ట్రంలో ఎన్నికలు ఒక సంవత్సరం ఉందని ఆ రాష్ట్రంలో ఇప్పుడు వాతావరణం రాజకీయ వేడి రగులుకుంటుంది. ఒకవైపు బిజెపి పార్టీ దేశంలోని అన్ని రాష్ట్రాల్లో కాషాయం జెండా ఎగరేయాలని తహతహలాడుతోంది. ఇదే అదనగా తీసుకొని దాదాపు భారతదేశంలోని అన్ని రాష్ట్రాల్లో కాషాయం జండా ఎగిరేల అమిత్ షా నేతృత్వంలో బిజెపి పార్టీ చక చక పావులు కలుపుతోంది.. కానీ భారతదేశంలోని వెస్ట్ బెంగాల్, కేరళ, తమిళనాడు రాష్ట్రాల్లో బిజెపి పప్పులు ఏం ఉడకడం లేదు..

ఎందుకంటే కేరళ తమిళనాడు ఈ రాష్ట్రాల్లో స్థానికులకే అధికారం కట్టబెట్టే ప్రజలు తమ ఉనికికి హాని కలిగితే తట్టుకోలేరు.. అక్కడ ప్రజలు పార్టీలకు అతీతంగా వాళ్లు నమ్మిన నాయకుడిని దేవుడిగా చూస్తూ వారికే అధికారం కట్టబెడతారు.. అలాంటి నేపథ్యం ఉన్న తమిళనాడులో ఇప్పుడు బీజేపీ పాగా వేస్తూ ఎన్డీఏ కూటమితో బిజెపి పొత్తు పెట్టుకుని బిజెపి అభ్యర్థిని తమిళనాడులో అనౌన్స్మెంట్ చేసింది.. ఇంత వరకు బాగానే ఉన్నా, అసలు ఇప్పుడు ముఖ్యమంత్రిగా ఉన్న స్టాలిన్ అంత తక్కువోడు ఏం కాదు...

ఇంకా సంవత్సరం ఉండగానే బిజెపి పార్టీ వేసే పన్నాగాలను తిప్పి కొట్టడానికి స్టాలిన్ తన పరిపాలన విధానంలో అనేక మార్పులను తీసుకొస్తున్నాడు.. ముఖ్యంగా బీజేపీ పార్టీ దేశంలో తమదైన విధానంతో ముందుకు వస్తున్న నేపథ్యంలో మొట్టమొదలు సనాతన ధర్మం, తర్వాత డి లిమిటేషన్ మూడోదిగా దక్షిణాది రాష్ట్రాల్లో హిందీ భాషను రుద్దడం ఒత్తిడి తీసుకురావడం బిజెపికి సమ్మతి కలిగించిన తమిళ ప్రజలు దానిని స్వీకరించడానికీ సుముఖంగా ఉండరు.. ఎందుకంటే తమిళ ప్రజలు మాట్లాడే అరవం భాష మాతృభాషకు ఏమైనా ముప్పు వాటిల్లితే వారు తట్టుకునే పరిస్థితి అక్కడి రాష్ట్ర రాజకీయాల్లో లేదు అని చెప్పాలి. అందుకనే తమిళ ముఖ్యమంత్రి స్టాలిన్ ఒక సంవత్సరం ముందుగానే బిజెపి పన్నాగాలను రాజకీయ వ్యూహాలను ముఖ్యంగా అమిత్ షా వేసే ప్రతి ఒక్క రాజకీయ కుట్రలను తిప్పి కొట్టడానికి తన విజయానికి పీఎంకే తోపాటు మరికొన్ని రాజకీయ పార్టీలను తన వైపు తిప్పుకునే ప్రయత్నం చేశాడు. ఇక స్టాలిన్ కొడుకు ఉదయనిది స్టాలిన్ కూడా రాష్ట్ర రాజకీయాల్లో బాగానే ప్రకంపనలు సృష్టిస్తున్నాడు. బిజెపి తీసుకొచ్చిన సనాతన ధర్మాన్ని దానిపై వచ్చిన దుమారాన్ని తిప్పికొట్టేలా తన తండ్రికి దగ్గ తనయుడు లాగా ఉదయినిది స్టాలిన్ రాష్ట్ర రాజకీయాల్లో తనదైన ముద్రను వేసుకునేలా తన ప్రజలను తన వైపు తిప్పుకునే ప్రయత్నం చేశాడు... స్టాలిన్ కి తన కొడుకు ఒకవైపు బలం ఉంటే ఇంకా వైపు విజయ్ సినిమా హీరోగా తమిళ రాష్ట్ర ప్రజలు మెగాస్టార్ చిరంజీవి కంటే ఎక్కువ అభిమానాన్ని సంపాదించుకున్నాడు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్నప్పుడు ఇక్కడ రాష్ట్రంలో చిరంజీవి ప్రజారాజ్యం పార్టీ స్థాపించినప్పుడు ఒక సీటు కూడా గెలుచుకోలేకపోయాడు దాని తర్వాత మళ్లీ ఎన్నికల్లో నిలబడి కాస్త సీట్లు సంపాదించుకొని

> **ఏఐఏడీఎంకే ఎన్ డి ఏ కూటమిలో బిజెపి ఒత్తు కుదుర్చుకొని పలని స్వామిని 2026 ఎన్నికల్లో అభ్యర్థిగా అనౌన్స్మెంట్ చేసింది. మొత్తానికి వెస్ట్ బెంగాల్ తమిళనాడు కేరళ ఈ రాష్ట్రాల్లో బిజెపి పార్టీ కాషాయపు జెండా ఎగరవెయ్యాలనే ఆలోచనలను మరి అక్కడి ప్రజలు తిప్పికొడతారా స్వాగతిస్తారా అనేది ఇంకా ఒక సంవత్సరం ఉన్న ఈ తరుణంలో అప్పటివరకు రాజకీయ సమీకరణాలు మారొచ్చు మారకపోవచ్చు..**

అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంతో పొత్తులు పెట్టుకొని పార్టీని అందులో కలిపేశాడు. ఇక ఆంధ్రప్రదేశ్లో జనసేనని పవన్ కళ్యాణ్ రాజకీయాల్లో ప్రవేశించినప్పటికీ ఇటు తెలంగాణ ఆంధ్రప్రదేశ్ లో కూడా ఒక్క సీటును కూడా సంపాదించుకోలేకపోయాడు.. కూటమి ఏర్పాటు చేసుకున్న తర్వాత చంద్రబాబు బిజెపి తో పొత్తు పెట్టుకున్న తర్వాత జగన్ మీద ఉన్న విముఖత పవన్ కళ్యాణ్ కి కలిసి వచ్చినట్టుగా మారి విజయాన్ని అందించింది ఇప్పుడు ఉప ముఖ్యమంత్రిగా అధికారంలో ఉన్నాడు..

తెలుగు రాష్ట్రాల్లో రాజకీయ సమీకరణాలు ఇలా ఉంటే వీటికి భిన్నంగా వెస్ట్ బెంగాల్ కేరళ తమిళనాడు ఆ రాష్ట్ర రాజకీయాలు భాష సంస్కృతి సాంప్రదాయాల పై ఎక్కువ ప్రభావం ఉంటుంది. తమిళలు గాని కేరళ రాష్ట్ర ప్రజలు గాని తమ భాషపై తమ సంస్కృతిపై ముప్పు వాటిల్లింది అనుకుంటే మిగతా నాయకులను పార్టీలను ఏమీ చూడరు. స్థానికులకే ఎక్కువ అవకాశం కల్పిస్తూ తమ నాయకు లకు అండగా ఆసరాగా నిలబడుతూ పనులు చేయించుకుంటారు.

సంక్షేమంతో పాటు ఉచిత హామీలు కూడా తమిళనాడులో స్టాలిన్ ప్రభుత్వం బాగానే అందిస్తోంది. కానీ 2026 ఎన్నికలు వస్తున్న నేపథ్యంలో ఎన్డీఏ కూటమితో పొత్తు పెట్టుకున్న బీజేపీ పార్టీ తమిళ రాష్ట్రంలో కచ్చితంగా కాషాయపు జెండా ఎగరవేయాలని రాజకీయ ఒత్తిడిని తీసుకొస్తూ స్టాలిన్ పై రాజకీయంగా దెబ్బతీయాలని ఆలోచనలతో అమిత్ షా ఆలోచనలకు పదులు పెడుతున్నారు.. నిజానికి తమిళనాడు రాష్ట్రంలో ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి పార్టీలు మారే విధంగా అక్కడి ప్రజలు తీర్పు తీరుస్తారు. ఉదాహరణకి కరుణానిధి 5 సంవత్సరాలు ఉంటే వెంటనే మరో ఐదు సంవత్సరాలు జయలలితకు అధికారాన్ని కట్టబెట్టిన అక్కడి ప్రజలు రాజకీయ మార్పును పాలన విధానాన్ని ఎప్పటికప్పుడు మార్పును కోరుకునే ప్రజలు తమిళులు..

జయలలిత కరుణానిధి ఒకప్పుడు ఉంటే ఇప్పుడు అదే వరుసలో స్టాలిన్ ఆ తర్వాత విజయ్ సినిమా హీరో అభిమానం చూడగొన్న అతను ఒక ప్రాంతీయ పార్టీని ఏర్పాటు చేసుకొని ఇప్పుడు స్టాలిన్ కి తోడుగా వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఎందుకంటే ఈమధ్య ఢిల్లీలో రాహుల్ గాంధీ చేసిన ప్రతి ఒక్క కార్యక్రమంలో విజయ్ దానికి సపోర్ట్ చేయడం మనం అర్థం చేసుకోవచ్చు.. ముఖ్యంగా విజయ్ క్రిస్టియన్ మైనారిటీ కి సంబంధించిన మనిషి కాబట్టి అక్కడ మినిమం కంటే ఎక్కువగా ఓట్లు సంపాదించుకునే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఎందుకంటే జోసఫ్ విజయ్ గా ఆయన మైనార్టీ ఓట్ల పై ఎక్కువ ప్రభావం పడే అవకాశాలు కనిపిస్తున్నాయి.

నిజానికి తమిళ రాష్ట్రంలో 234 సీట్లకు గాను మ్యాజిక్ ఫిగర్ 118 సీట్లు సంపాదించుకోవాలి. కానీ 118 సీట్లు ఇప్పుడున్న పరిస్థితుల్లో ఏ పార్టీకి కూడా క్లారిటీగా వచ్చే అవకాశాలు కనిపించడం లేదు.. ఆంధ్రప్రదేశ్లో కూటమి విజయం సాధించినటుగా తమిళ రాష్ట్రంలో బిజెపి ఎన్డీఏతో పొత్తు పెట్టుకుని ఎలాగైనా అధికారం దక్కించుకోవాలని రాజకీయంగా సమీకరణాలను ఏర్పాటు చేసుకుంటుంది. కేరళ తమిళనాడు ఈ రెండు రాష్ట్రాలను పరిశీలించుకుంటే లోకల్ గా అంటే స్థానికంగా ఉన్న తమ నాయకులను మాత్రం గెలిపించుకునే అవకాశాలు గట్టిగా కనిపిస్తున్నాయి. నాన్ లోకల్ గా ఉన్న ఎంత పెద్ద రాజకీయ పార్టీ నాయకులైన ఓడించడానికి వాళ్లకు క్షణకాలం పట్టదనే రాజకీయ సమీకరణాలు చరిత్రలో కోకోలలుగా కనిపిస్తాయి.. కానీ బిజెపి పార్టీ ఇవన్నీ పట్టించుకోకుండా ఖచ్చితంగా కాషాయపు జెండా తమిళ రాష్ట్రంలో



✍ కడారి శ్రీనివాస్
సీనియర్ జర్నలిస్ట్ (జయభేరి),
తెలంగాణ రాష్ట్ర ఉత్తమ ఎడిటోరియల్ జర్నలిస్ట్ అవార్డు గ్రహీత

ఎగరాలి అనే ఒకే ఒక ఉద్దేశంతో ఎన్డీఏతో పొత్తు పెట్టుకుని స్టాలిన్ కి మనుగడ లేకుండా చేయాలనే ఆలోచనలు రాజకీయ సమీకరణాలకు చక చక పావులు కలుపుతోంది. స్టాలిన్ చేతులు కట్టుకొని కూర్చుంటాడు అనుకున్న బిజెపి పార్టీకి ఎదురు దెబ్బ తాకనుంది. ఇప్పటికే స్టాలిన్ ఎదురుదాడికి దిగుతూ ద్రవిడులను చేస్తున్నారు.. బిజెపి మతతత్వ పార్టీ అని చెబుతూనే సనాతన ధర్మాన్ని మోసుకొస్తూ మనువాదాన్ని తమ నెత్తి మీద పెట్టుకొని పరిపాలిస్తున్న పార్టీ రాజ్యాంగాన్ని పూర్తిగా మార్చేసే ప్రయత్నం చేస్తున్న బిజెపి పార్టీ ప్రతి ఒక్క అంశాన్ని తమిళ్లోకి వివరించే ప్రయత్నం చేస్తున్నాడు స్టాలిన్... ముఖ్యమంత్రిగా స్టాలిన్ కేంద్రంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రధానికి కౌంటర్ ఇవ్వడానికి కూడా వెనుకాడడంలేదు.

ఇదిలా ఉంటే ఏఐఏడీఎంకే ఎన్ డి ఏ కూటమిలో బిజెపి ఒత్తు కుదుర్చుకొని పలని స్వామిని 2026 ఎన్నికల్లో అభ్యర్థిగా అనౌన్స్మెంట్ చేసింది. మొత్తానికి వెస్ట్ బెంగాల్ తమిళనాడు కేరళ ఈ రాష్ట్రాల్లో బిజెపి పార్టీ కాషాయపు జెండా ఎగరవెయ్యాలనే ఆలోచనలను మరి అక్కడి ప్రజలు తిప్పికొడతారా స్వాగతిస్తారా అనేది ఇంకా ఒక సంవత్సరం ఉన్న ఈ తరుణంలో అప్పటివరకు రాజకీయ సమీకరణాలు మారొచ్చు మారకపోవచ్చు.. కానీ తమిళ ప్రజలు గాని కేరళ ప్రజలు గాని వెస్ట్ బెంగాల్ ప్రజలు కానీ మహారాష్ట్ర ప్రజలు కానీ తెలంగాణ ప్రజలు గాని రాజ్యాంగాన్ని అవమాన పరిచిన దాన్ని తీసేయాలని చూసిన ఊరుకునే పరిస్థితి లేదు కచ్చితంగా బిజెపి పార్టీని బొంద పెట్టడానికి కూడా వెనుక అడుగు వేయరు..

## అదనపు కలెక్టర్ స్థాయి అధికారికి బాధ్యత

సంబంధించిన ఇందిరా డెయిరీ, చెరువులు పర్యాటక రంగం పనుల అభివృద్ధిపై విస్తృతస్థాయిలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇందిరా కోఆపరేటివ్ డెయిరీ ప్రాజెక్టులో గేదెల కొనుగోలు అనేది కీలకమైన అంశమని, ఈ వ్యవహారం అంతా కూడా అదనపు కలెక్టర్ స్థాయి అధికారితో పాటు drda, pd పర్యవేక్షణలో జరగాలని ఆదేశించారు. కొనుగోలు వ్యవహారంలో ఎటువంటి పొరపాట్లు జరిగిన సంబంధిత అధికారిదే బాధ్యత అని స్పష్టం చేశారు. గేదెలు ఎక్కడ, ఏవి కొనుగోలు చేయాలి అనేది లబ్ధిదారుల నిర్ణయానికి వదిలివేయాలని ఆదేశించారు.

20 వేల మంది లబ్ధిదారులు, 40 వేల గేదెలతో డెయిరీ ప్రారంభిస్తున్న నేపథ్యంలో గేదెలకు అవసరమైన గడ్డి పెంపకం, అవసరమైన స్థలం పైన సమీక్ష చేశారు. గేదెలు కొనుగోలు చేసే సమయంలో ఇన్సూరెన్స్ చేయించాలని అధికారులకు సూచించారు. గ్రామాల్లో సమావేశాలు నిర్వహించేటప్పుడు అందరినీ ఆహ్వానించాలని, అదనపు ఆదాయం సృష్టించడం, గేదెల సంరక్షణ, పాల సేకరణ, మార్కెటింగ్ తదితర అంశాల అన్నిటి పైన లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని సూచించారు. పాల వ్యాపారంలో లబ్ధిదారులకు అవగాహన కలిగించేందుకు ముల్కనూరు, విజయ వంటి డెయిరీ ల సందర్శనకు దశలవారీగా తీసుకువెళ్లాలని అధికారులను డిప్యూటీ సీఎం ఆదేశించారు. డెయిరీ నిర్వహణకు సంబంధించిన పూర్తిస్థాయి కార్యాలయం, సిబ్బందిని వెంటనే ఏర్పాటు చేయాలని సూచించారు. సలహాదారును వెంటనే నియమించాలని కోరారు. డెయిరీ కమిటీ సభ్యులు కనీసంగా వారానికి ఒకసారి సమావేశాలు నిర్వహించేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. లబ్ధిదారుల ఇళ్లల్లో గేదెల సంరక్షణకు షెడ్ల నిర్మాణం, పచ్చి, ఎండు గడ్డి లబ్ధిదారుల ఇళ్లకు నేరుగా సరఫరా చేసేందుకు అవసరమైన ఏర్పాట్ల పైన సమీక్షించారు. గేదెలకు నిరంతరం ఆరోగ్య పరీక్షలు, చికిత్సలు నిర్వహించేందుకు ప్రతి మండలానికి రెండు పశు వైద్య అంబులెన్సులు అందుబాటులోకి తీసుకురానున్నట్టు వివరించారు.

**చెరువులు - పర్యాటక అభివృద్ధికి వెంటనే టెండర్లు పిలవండి**

మధిర, జమలాపురం చెరువులను టూరిజం ప్రాజెక్టులు అభివృద్ధి చేసేందుకు అనుమతులు వచ్చిన నేపథ్యంలో వెంటనే టెండర్లు పిలిచి పనులు ప్రారంభించాలని డిప్యూటీ సీఎం నీటిపారుదల, పర్యటక శాఖ అధికారులను ఆదేశించారు. ఈ చెరువుల పరిధిలో టూరిజం ప్రాజెక్టులో భాగంగా నిర్మించనున్న కాటేజీలు, బోట్స్, మినీ హాల్స్ కు సంబంధించిన డిజైన్లను డిప్యూటీ సీఎం పరిశీలించారు. వీటితోపాటు మాటూరు, eneedram, బయ్యారం, కలకోట, చిరుమర్రి, ముత్తారం, చింతకాని చెరువులు, పర్యాటక ప్రాంతాల అభివృద్ధి ప్రగతిని ఈ సమావేశంలో సమీక్ష జరిపారు. సమావేశంలో drdo సన్యాసయ్య, సెర్ప్ సరిత, నీటిపారుదల శాఖ అధికారులు ce రమేష్ బాబు, ఎగ్జిక్యూటివ్ ee రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఒకే రోజు రెండు చోట్ల గంజాయి స్వాధీనం



✍ జయభేరి, సికింద్రాబాద్:

ఒకే రోజు రెండు చోట్ల బారీ స్థాయిలో గంజాయి ని స్వాధీనం చేసుకోవడంతో పాటు ఒక అంతరాష్ట్ర గంజాయి స్మగ్లర్ ను రైల్వే పోలీసులు రిమాండ్ కు తరలించారు. టీజీఏఎన్బీ అధికారులు, ఆర్పీ ఎఫ్ పోలీసులతో కలసి సంయుక్తంగా సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ లో తనికీలు చేసి అనుమాన స్పదంగా ఉన్న ఒరిస్సాకు చెందిన సమీర్ బిషోయి అదుపులోకి తీసుకొని అతడి నుండి 6.15లక్షల విలువైన 12.3కిలోల గంజయిని స్వాధీనం చేసుకొని రిమాండ్ కు తరలించినట్లు సికింద్రాబాద్ జీఆర్పీ డీఎస్పీ ఎస్ ఎన్ జావేద్ తెలిపారు. ఒడిస్సా నుండి మహారాష్ట్రలోని దాదర్ కు తరలిస్తున్నట్లు తేలిందని, ప్రధాన నిందితుడు మున్నా నాయక్ పరారీలో ఉన్నట్లు పేర్కొన్నారు. మరొక్క కేసులో జీఆర్పీ, ఆర్పీఎఫ్ పోలీసులు సంయుక్తంగా లింగంపల్లి రైల్వే స్టేషన్ లో కోణార్క్ ఎక్స్ ప్రెస్ రైల్ లో తనికీలు చేయగా జనరల్ కోచ్ లో ఎరుపు రంగు బ్యాగ్ అనుమానాస్పద స్థితిలో కనిపించిందని హైదరాబాద్ జీఆర్పీ ఇన్ స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. బ్యాగ్ కి సంబంధించిన వ్యక్తి కోసం ఎవరు కనిపించలేదు. మధ్యవర్తుల సమక్షంలో వీడియో చిత్రీకరణతో ఒపెన్ చేసి చూడగా అందులో 13ప్యాకెట్ల గంజాయి లభించింది. 12కిలోల గంజాయి దీని విలువ సుమారు 6లక్షలు ఉంటుందని పేర్కొన్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు. ఒకే రోజు 12లక్షల విలువైన 24కిలోల గంజాయి స్వాదీనం చేసుకున్నారు రైల్వే పోలీసులు.

# బీఆర్ఎస్ రజతోత్సవ వేడుకలను విజయవంతం చేద్దాం

- పీర్జాదిగూడలో "చలో వరంగల్" వాల్ పోస్టర్ ఆవిష్కరణ
- పాల్గొన్న మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి, మల్కాజిగిరి బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి



**జయభేరి, మేడిపల్లి :**

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో జరగనున్న బీఆర్ఎస్ పార్టీ 25రజతోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని మాజీ మంత్రి, మేడ్చల్ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపిచ్చారు. ఈ నెల 27న వరంగల్ లో జరగనున్న వేడుకలకు సంబందించిన వాల్ పోస్టర్ను మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి, మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి, పీర్జాదిగూడ మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...16 నెలల నుంచి కాంగ్రెస్ వచ్చింది కరువు వచ్చింది.. కాంగ్రెస్ వచ్చింది నీళ్లు బంద్ అయినాయి.. కాంగ్రెస్ వచ్చింది కరెంటు పోయింది..కాంగ్రెస్ వచ్చింది రియల్ ఎస్టేట్ మొత్తం కుప్పకూలిపోయిందదాంటూ ఎద్దేవా చేశారు. కేసిఆర్ అంటేనే అభివృద్ధి, సంక్షేమం అని ప్రజలు కాంగ్రెస్, మాయమాటలను నమ్మి మోసపోయామని ఇప్పుడు మళ్ళీ కెసిఆర్, కేటీఆరే కావాలంటున్నారని, ఈనెల 27న వరంగల్ బీఆర్ఎస్ పార్టీ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు కొల్తూరి మహేష్, దొంతిరి హరి శంకర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, సీనియర్ నాయకుల లేతాకుల రఘుపతి రెడ్డి, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి, బోడుప్పల్ బీఆర్ఎస్ అధ్యక్షులు మంద సంజీవరెడ్డి, మనోరంజన్ రెడ్డి, జావీద్ ఖాన్, ప్రభు, ఆంజనేయులు, బాలరాజు, వెంకట్, యాసారం మహేష్, జోగిరెడ్డి, శంకర్, రాజశేఖర్, సతీష్, మల్లం వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## ఈనెల 27వ తేదీన చలో ఓరుగల్లా...? పోరుగల్లా..? తేల్చేద్దాం..!

**జయభేరి, ఘట్కేసర్ :**

చామకుర మల్లారెడ్డి, మాజీ మంత్రి, మేడ్చల్ నియోజకవర్గం శాసనసభ్యులు వరంగల్ లో ఈ నెల 27న జరిగే BRS పార్టీ రజతోత్సవ సభ సందర్భంగా ఘట్కేసర్ మున్సిపాలిటీ పరిధిలో చలో వరంగల్ కార్యక్రమ గోడ పత్రికలను విడుదల చేయడం జరిగింది. అలాగే సన్నాహక సమావేశంలో పాల్గొనడం జరిగింది.

## భూభారతి చట్టంపై అవగాహన

- తహసిల్దార్ వెంకట నర్సింహా రెడ్డి
- రైతులు, గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని సూచన



**ఏప్రిల్ 18:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన భూభారతి చట్టంపై అవగాహన సదస్సులు నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా ఈ నెల 19 న మూడు చింతలపల్లి మండలం కేశవరం గ్రామంలో సూపర్ సంగీత్ ఫంక్షన్ హాల్ లో భూ భారతి చట్టంపై అవగాహన నిర్వహించనున్నట్లు తహసీల్దార్ వెంకట నర్సింహరెడ్డి తెలిపారు. భూ సంబంధిత సమస్యలు ఏవైనా ఉంటే ఈ భూభారతి చట్టం ద్వారా పరిష్కరించుకోవచ్చని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, రైతులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## అందుబాటులోకి తార్నాక జంక్షన్

**జయభేరి, తార్నాక:**

గత 8 సంవత్సరాలుగా మూసి ఉన్న తార్నాక జంక్షన్ మళ్లీ వాహనదారులకు అందుబాటులోకి వచ్చింది.తార్నాక జంక్షన్ సిగ్నల్ ను ట్రాఫిక్ సిటీ పోలీసులు రీ ఓపెన్ చేశారు. ఉస్మానియా యూనివర్సిటీ నుంచి లాలాపేట్ వైపు వాహనాలు నేరుగా రాకపోకలు సాగించేందుకు ఏర్పాట్లు చేశారు. శుక్రవారం ఏప్రిల్ 18 (నేటి) నుంచి మే 2 వరకు ట్రయల్ రన్ ను నల్లకుంట ట్రాఫిక్ పోలీసులు నిర్వహించనున్నారు.

## ఐడియల్ కిచెన్ ప్రారంభం

**జయభేరి, మేడిపల్లి :**



పిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మేడిపల్లి హనుమాన్ టెంపుల్ సమీపంలో చంద్రకాంత్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేయబడిన "ఐడియల్ కిచెన్" ప్రారంభోత్సవ వేడుక ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, పిర్జాదిగూడ మాజీ మేయర్ అమర్ సింగ్ హాజరై రిబ్బన్ కట్ చేసి కిచెన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ మేయర్ అమర్ సింగ్ ఐడియల్ కిచెన్ యజమాని చంద్రకాంత్ ని, వారి కుటుంబ సభ్యులను ప్రత్యేకంగా అభినందించి, శుభాకాంక్షలు తెలియజేశారు. కొత్తగా ప్రారంభమైన ఈ కిచెన్ విజయవంతంగా, అభివృద్ధి చెందుతూ కొనసాగాలని, ఇలాంటి మరిన్ని కిచెన్స్ ఏర్పాటు చేసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి CI గోవింద్ రెడ్డి, మాజీ డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్, మాజీ కార్పొరేటర్లు భీమ్ రెడ్డి నవీన్ రెడ్డి, సుభాష్ నాయక్, మాజీ కోఆప్షన్ సభ్యులు జగదీశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దర్గా దయాకర్ రెడ్డి, పప్పుల అంజిరెడ్డి, కుర్ర శ్రీకాంత్, బుచ్చి యాదవ్, గడ్డం రాంరెడ్డి, యాసారం మహేష్, శ్రీనివాస్ రెడ్డి, ఆకుల మధుకర్, రాజారాజు, కొల్తూరి సాయి, మద్ది కిషోర్, సక్రు నాయక్, స్థానిక కాలనీ వాసులు, ఐడియల్ కిచెన్ సిబ్బంది, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గావ్ ఛలో.. బస్తీ ఛలో..!

**జయభేరి, ఎల్బీనగర్ :**



భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు అటల్ బిహారీ వాజ్పేయి శతజయంతి ఉత్సవాలో భాగంగా హయత్ నగర్ బిజెపి డివిజన్ అధ్యక్షులు గంగాని శ్రీను ఆధ్వర్యంలో నిర్వహించిన "గావ్ ఛలో బస్తీ ఛలో" కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు పలువురు కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్ధిదారులను, హయత్ నగర్ అనుమగల్ లోని పలువురు దళిత సంఘాల పెద్దలను వారు శాలువతో సత్కరించి, పేద మధ్యతరగతి కుటుంబాల కోసం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు పథకాలను వారికి వివరించి అర్హులైన ప్రతి ఒక్కరు కేంద్ర ప్రభుత్వ పథకలను సద్వినియోగం చేసుకోవాలని వారు తెలపడం జరిగింది. దేశం కోసం ప్రజల కోసం గత 11 సంవత్సరాలుగా నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న సాహోసో పేత నిర్ణయాలు. సర్జికల్ స్టిక్స్, వైమానిక దాడులు, పెద్ద నోట్ల రద్దు, జిఎస్టి, ఆర్టికల్ 370 రదు, త్రిపుల్ తలక్ రదు, అయోధ్యలో రామ మందిర నిర్మాణం, తాజాగా వక్ఫ్ బోర్డ్ సవరణ.. మరెన్నో చారిత్రక నిర్ణయాలను తీసుకొని భారతదేశాన్ని ప్రగతి పథంలో ముందుకు తీసుకెళ్తూ ప్రపంచంలోనే ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ నిలిచిందని.

**పేద ప్రజల కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పలు పథకాలు..**

ఉజ్వల యోజన (ఉచిత గ్యాస్ సిలిండర్), స్వచ్ఛ భారత్, హర్ ఘర్ జల్, ముద్ర యోజన, ఆయుష్మాన్ భరత్, కిసాన్ సమ్మాన్ నిధి, ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ యోజన, కరోనా సమయం నుండి దేశ ప్రజలందరికీ ఉచిత రేషన్ బియ్యం వంటి ఎన్నో కేంద్ర ప్రభుత్వ పథకాలు.

**తెలంగాణ అభివృద్ధికి మోడీ సహకారం..**

తెలంగాణ అభివృద్ధికి మోడీ ప్రభుత్వం గణనీయంగా కృషిచేస్తుందని, రామగుండం ఎరువుల ఫ్యాక్టరీను పున ప్రారంభించడం ద్వారా రాష్ట్ర రైతులకు ఎరువుల కొరత లేకుండా చూశారు, రాష్ట్రరైతాంగానికి అవసరమైన ఎరువులు విత్తనాలు యంత్రికరణం మద్దతు ధర కిసాన్ సమ్మాన్ నిధి సాయం, భీమా, రుణాలు అందుబాటులోకి తీసుకొచ్చి, వ్యవసాయ అభివృద్ధికి తోడ్పటు అందిస్తుందన్నారు, నిజామాబాద్ పసుపు బోడు ఏర్పాటు, పెద్ద ఎత్తున జాతీయ రహదారుల రైల్వే లైన్లు నిర్మించి రాష్ట్రంలో రవాణా సదుపాయాలు మెరుగు పరచడమే కాకుండా మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలకు తెలంగాణ రాష్ట్రానికి పెద్దపీట వేయడం జరిగింది, గత 11 ఏళ్లలో మోడీ ప్రభుత్వం 10లక్షలకోట్ల రూపాయలు తెలంగాణ అభివృద్ధికి సంక్షేమానికి వేచించిందని కార్పొరేటర్ ప్రజలకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కళ్లెం రవీందర్ రెడ్డి, జక్కిడి ప్రభాకర్ రెడ్డి, మల్కాజిగిరి పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ బండారి భాస్కర్, డివిజన్ అధ్యక్షులు గంగాని శ్రీను, జిల్లా నాయకులు ఉగాది ఎల్లప్ప, పారంద మహేష్, జంజ్య నాయక్, అధ్యక్షురాలు పార్వతి, డివిజన్ ప్రధాన కార్యదర్శిలు సంఘీ అశోక్, గోవింద చారి, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నా గొంతులో ప్రాణం ఉన్నంత వరకు ప్రజలకు సేవ చేస్తా..

**జయభేరి, ఘట్కేసర్ :**



ఘట్కేసర్ మున్సిపాలిటీలో ఔటర్ రింగ్ రోడ్ జంక్షన్ లో మల్లారెడ్డి సేవా ట్రస్ట్ ద్వారా చలివేంద్రం, మజ్జిగ కేంద్రాన్ని ప్రారంభించిన మాజీ మంత్రి మేడ్చల్ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి. అనంతరం ఘట్కేసర్ మున్సిపాలిటీ, ఘట్కేసర్ మండలం. పోచారం మున్సిపాలిటీల బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని ఏర్పాటు చేసి ఈనెల 27న జరిగే బిఆర్ఎస్ పార్టీ 25 వసంతాల రజోత్సవ సభ పోస్టర్ ను ఆవిష్కరించిన మల్లారెడ్డి. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ.. నా గొంతులో ప్రాణం ఉన్నంత వరకు మేడ్చల్ నియోజకవర్గం ప్రజలకు సేవ చేస్తూనే ఉంటానని మేడ్చల్ నియోజకవర్గ ప్రజలకు రుణ పడి ఉంటానని వారి రుణం ఎప్పటికీ తీర్చలేనని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోకాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి సుమారు 16 నెలలు పూర్తికావస్తున్న వారిచ్చినా ఐదు గ్యారెంటీలు 420హామీలను నెరవేర్చక ప్రజలకు చాలా ఇబ్బందులు గురి చేస్తున్నారు. కాంగ్రెస్ వచ్చింది కరువు వచ్చింది. కాంగ్రెస్ వచ్చింది రైతుబంధు మాయమైంది. కాంగ్రెస్ వచ్చింది సరైన ఎరువులు లేవు కాంగ్రెస్ వచ్చింది పెన్షన్లు లేవు. కాంగ్రెస్ పాలనలో తెలంగాణ రాష్ట్రం మొత్తం దివాలా తీసింది అని. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా కాంగ్రెస్ పార్టీని ప్రజలు తరిమి తరిమి కొడతారని చిత్తుచిత్తుగా ఓడించడానికి ఎదురుచూస్తున్నారు అని మళ్లీ బిఆర్ఎస్ ప్రభుత్వం రావాలి మళ్లీ కెసిఆర్ ఏ రావాలి. ఈ కార్యక్రమంలో మల్లారెడ్డి హెల్త్ సిటీ చైర్మన్ చామకూర భద్రారెడ్డి. ఘట్కేసర్ మున్సిపాలిటీ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు బండారి శ్రీనివాస్ గౌడ్. ఘట్కేసర్ మండల పార్టీ అధ్యక్షులు రమేష్. పోచారం మున్సిపాలిటీ పార్టీ అధ్యక్షులు మందాడి సురేందర్ రెడ్డి. బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పార్టీ అధ్యక్షులు మంద సంజీవరెడ్డి. ఘట్కేసర్ రైతు సహకార సంఘం డైరెక్టర్లు. మున్సిపాలిటీ మాజీ చైర్మన్లు. వైస్ చైర్మన్లు. కౌన్సిలర్. మాజీ సహకార బ్యాంక్ చైర్మన్లు. మాజీ కోఆప్షన్ సభ్యులు. డైరెక్టర్లు. మాజీ సర్పంచులు మాజీ ఎంపిటిసిలు మాజీ వార్డ్ సభ్యులు. బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు ఉద్యమకారులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




## దుద్దులపల్లి గ్రామంలో వడ్లు కొనుగోలు కేంద్రం ప్రారంభం

**జయభేరి, జయభేరి, సైదాపూర్ :**

సైదాపూర్ మండల్ దుద్దనపల్లి గ్రామంలో శుక్రవారం వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన విశాల సహకారం సంఘ అధ్యక్షులు కొత్త తిరుపతి రెడ్డి ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గుండారపు శ్రీనివాస్, తాళ్ల పెల్లి వెంకటేశం, చాడ కొండారెడ్డి, చల్ల వెంకన్న, చాడ మహేందర్ రెడ్డి, ఆడెపు రాజేందర్, తాటిపల్లి యుగంధర్ రెడ్డి, సోమరపు రాజయ్య, బొల్లి వెంకటేష్, అప్పల మల్లేష్, గట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ విద్యాధరీ క్షేత్రంలో.. మూలా నక్షత్ర విశేష పూజలు



**జయభేరి, వర్గల్, ఏప్రిల్ 18 :**

ప్రసిద్ధ వర్గల్ శ్రీ విద్యాధరి క్షేత్రంలో శుక్రవారం మూలా నక్షత్ర విశేష పూజలు వైభవంగా జరిగాయి. ఆలయ వ్యవస్థాపక చైర్మన్ బ్రహ్మశ్రీ యాయవరం చంద్రశేఖర శర్మ సిద్ధాంతి నేతృత్వంలో అమ్మవారికి విశేష పంచామృతాభిషేకం, చండీ హోమం, అలంకరణ, ప్రత్యేక పూజలు, లక్ష పుష్పార్చన తదితర కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్షేత్రానికి తరలివచ్చిన భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తీర్థ ప్రసాదాలతో పాటు మహాప్రసాదం అందజేయగా, భక్తులు అమ్మవారిని దర్శించుకుని తవ చిన్నారులకు అక్షర స్వీకారాలు చేయించారు.

## సీసీ కెమెరాల కొరకు ఆర్థిక సహాయం



**జయభేరి, గుడిపల్లి :**

గుడిపల్లి మండల కేంద్రం లో సీసీ కెమెరాలు పనిచేయకపోవడంతో సంబంధిత అధికారులు యువ నాయకులు కున్ రెడ్డి రాజశేఖర్ ని సంప్రదించగా స్పందించిన రాజశేఖర్ రెడ్డి వెంటనే వాటికీ ఐయె ఖర్చులు 12000 రూపాయల విలువ చేసే పరికరాలు టెక్నిషియన్ ఆదాసు రమేష్ కి గుడిపల్లి మండల కేంద్రం లోని గ్రామపంచాయతీ కార్యాలయంలో అందచేయడం జరిగింది ఇంతటి సహకారం చేసినందుకు కూన్ రెడ్డి రాజశేఖర్ రెడ్డిని అభినందించినారు.

## కేఎంపి హెల్పింగ్ హాండ్స్ వెల్ఫేర్ సొసైటీ సేవలు అభినందనీయం

- పసునూరి యుగేందర్ రెడ్డి



**జయభేరి, కొండమల్లేపల్లి :**

కేఎంపి హెల్పింగ్ హాండ్స్ వెల్ఫేర్ సొసైటీ సేవలు అభినందనీయమని మాజీ జెడ్పిటిసి సలహాదారులు ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పసునూరి యుగేందర్ రెడ్డి అన్నారు .పట్టణానికి చెందిన నల్గొండ రోడ్డులో నివాసముంటున్న మహమ్మద్ జామిన్ అలీ జరీనాల ఆర్థిక పరిస్థితి ఇబ్బందికరంగా ఉందని కెఎంపి హెల్పింగ్ హాండ్స్ వెల్ఫేర్ సొసైటీ సృష్టికి రావడంతో యుగేందర్ రెడ్డి తో కలిసి శుక్రవారం 25వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న పేదలకు, ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న నిరుపేదలకు తమ వంతు సహాయంగా ఉపయోగపడుతూ, రక్తదాన కార్యక్రమాలు వంటివి చేపట్టడం అభినందనీయమన్నారు. ఇటువంటి సేవా కార్యక్రమాలు మునుముందు మరెన్నో చేయాలని సూచించారు. మీరు చేసే సేవా కార్యక్రమాలలో తాను కూడా పాలుపంచుకుంటానని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కేఎంపి హెల్పింగ్ హాండ్స్ సొసైటీ నిర్వాహకులు ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ ఏరుకొండ రాము, కూన భానుచందర్ సభ్యులు అలుగుబెల్లి నాగార్జున రెడ్డి, దండు రవికుమార్, గ్యార యాదగిరి, ఆర్కే, కుందారపు సాయి, సురేష్ ,అందుగుల పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మావోయిస్టులకు వ్యతిరేకంగా పోస్టర్లు

**జయభేరి, మంచిర్యాల:**

కోటపల్లి మండలంలోని మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలలో ఆదివాసి యువజన సంఘం పేరున మావోయిస్టులకు వ్యతిరేకంగా వాల్ పోస్టర్లు వెలిసాయి. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలైన పంకిడి సోమారం, నక్కలపల్లి, వెంచపల్లి గ్రామాలలో వాల్ పోస్టర్లు కనిపించాయి. ఆదివాసుల జీవనాధారమైన అడవుల్లోకి వెళ్లకుండా అడ్డుకుంటారా..మావోయిస్టులారా ఇంకెన్నాళ్లీ అరాచకాలని ప్రశ్నించారు. అడవుల్లో బాంబులు ఆదివాసుల గుండెల్లో గుబులు మావోయిస్టులారా సిగ్గు సిగ్గు. ఆదివాసులు మావోయిస్టులపై తిరగబడే రోజులు దగ్గర్లోనే ఉన్నాయి జాగ్రత్త అంటూ వాల్ పోస్టర్లలో పేర్కొన్నారు.



## నెమ్మికంటి సుమిత్రమ్మ చిత్రపటానికి నివాళులర్పించి న మాజీ ఎమ్మెల్యే

**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ పట్టణ పరిధిలోని గణేశ్ నగర్ కాలనికి చెందిన నెమ్మికంటి గౌరి శంకర్ (అడ్వకేట్ ) తల్లి నెమ్మికంటి సుమిత్రమ్మ గారి చిత్రపటానికి వారి స్వగృహంలో పూలమాల వేసి నివాళులర్పించి, అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన సిపిఐ జాతీయ సమితి సభ్యులు, మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్ రెడ్డి , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహా రెడ్డి నివాళులర్పించిన ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నర్సింహా,సిపిఐ మండల కార్యదర్శి దేప సుదర్శన్ రెడ్డి, సహాయ కార్యదర్శి నూనె రామస్వామి, AISF జిల్లా అధ్యక్షులు వలమల్ల ఆంజనేయులు, వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వర్షంతో నష్టపోయిన మామిడి రైతులను పరామర్శించిన ఎమ్మెల్యే



**జయభేరి, పరకాల, ఏప్రిల్ 18:**

శుక్రవారం పరకాల నియోజకవర్గం ఆత్మకూరు మండలం కటాక్షపూర్ గ్రామంలో ఇటీవల కురిసిన అకాల వర్షం, వడగాలులు వలన దెబ్బతిని నష్టపోయిన మామిడి తోట రైతులను అధికారులతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి సందర్శించారు. పంట నష్టానికి గల కారణాలను రైతుల నుండి అడిగి తెలుసుకున్నారు. పంట నష్టపోయిన రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటామని, ప్రభుత్వం నుండి నష్టపరిహారం ఇప్పించి సహకరిస్తానన్నారు.

## కేసిఆర్ ను కలిసిన బండి రజనీ

- నియోజకవర్గ ఇంచార్జి బాధ్యతలు అడిగిన బండి
- పార్టీని నమ్ముకున్న వారికి గుర్తింపు ఉంటుందన్న కేసిఆర్



**జయభేరి, హసన్ పర్తి, ఏప్రిల్ 18:**

తెలంగాణ స్వరాష్ట్ర సాధకుడు, తొలి ముఖ్యమంత్రి బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసిఆర్ ని నేడు ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రంలో మర్యాద పూర్వకంగా కలిసి ఆశీస్సులు తీసుకున్న హసన్ పర్తి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు డా. బండి రజిని కుమార్. 2001 లో పార్టీ ఆవిర్భావం తరువాత హసన్ పర్తి మండలం బైరాన్పల్లి గ్రామశాఖ అధ్యక్షుడిగా కేసిఆర్ సారథ్యంలో గులాబీ జెండాతో మొదలైన తన ప్రయాణం నేడు పార్టీ రజతోత్సవ వేళ హసన్ పర్తి మండల పార్టీ అధ్యక్షునిగా కేసిఆర్ నాయకత్వంలో ముందుకు సాగుతున్న నేపథ్యాన్ని కేసిఆర్ కి వివరించడం జరిగింది. పార్టీని నమ్ముకుని పనిచేస్తున్న వారికి తప్పకుండా గుర్తింపు ఉంటుందని కేసిఆర్ హామీ ఇచ్చారు.

## విద్యార్థులకు బ్యాగ్స్ వాటర్ బాటిల్స్ పంపిణీ



**జయభేరి, పరవాడ:**

అంబేద్కర్ జయంతి సందర్భంగా నిర్వహించిన వివిధ రకాల పోటీల్లో గెలుపొందిన వారికి గిఫ్ట్ లను ఎన్టీపీసీ హోం HR బి .బి పాత్ర, డీజీమ్ HRఅనిత్ కుమార్, ఎన్టీపీసీ సింహాద్రి ఎస్సీ/ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యుల మీదుగా జరిగింది. ఈ కార్యక్రమంలో హోంHR బిబి పాత్ర మాట్లాడుతూ అనేక దూరప్రాంతాల నుండి ఎన్నో ఆశలతో చదువుకోవటానికి వచ్చిన విద్యార్థునులను ఆయన అభినందిస్తూ ఆశయసాధనకోసం ఎంతో కష్టపడిచదవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్టీపీసీ సింహాద్రి ఎస్సీ/ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు G. చంద్ర శేఖర్ మాట్లాడుతూ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్కూల్ బ్యాగ్స్ వాటర్ బాటిల్స్ పంపిణీ చేయడం సంతోషంగా ఉన్నదని భవిష్యత్ లో మరిన్ని కార్యక్రమాలు చెయ్యాలని భావిస్తున్నట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్టీపీసీ సింహాద్రి ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ బాడీ సభ్యులు, అసోసియేషన్ సభ్యులు గుంటూరు. శ్రీనివాస్, గూడ.సుధాకర్, టి.రాజలింగం, నారాయణ రావు, తాత బాబు, చిట్టి బాబు, ప్రసాద్, మహేష్, చినబ్బాయి, అధియ్య, సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

## రజాకార్ల వారసులకు వ్యతిరేకంగా పోరాటం చేస్తాం

**జయభేరి, హైదరాబాద్, ఏప్రిల్ 18 :**

ఎంఐఎం పార్టీకి కాంగ్రెస్, బిఆర్ఎస్ జీ హుజూర్ అంటూ సలాం కొడుతున్నాయని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి విమర్శలు గుప్పించారు. హైదరాబాద్ స్థానికసంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలపై బిజెపి సమావేశం నిర్వహించింది. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ ఎందుకు పోటీచేయడం లేదో ప్రజలకు చెప్పాలని నిలదీశారు. మజ్లిస్ మోచేతి నీళ్లు తాగుతూ బిజెపిని విమర్శించే నైతిక హక్కు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, బిఆర్ఎస్ అధినేత, మాజీ సిఎం కేసీఆర్‌కు ఉందా? అని కిషన్ రెడ్డి అడిగారు. తాము రజాకార్ల వారసులకు వ్యతిరేకంగా పోరాటం చేస్తామని స్పష్టం చేశారు.

# జర్నలిస్టులను ముఖ్యమంత్రి గుర్తించాలి

- అక్రిడేషన్ ఉంటేనే జర్నలిస్ట్ అనేది అవస్థవం
- తెలంగాణ రాష్ట్రంలో పాత్రికేయులకు జరుగుతున్న అన్యాయంపై
- తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ అసోసియేషన్ పోరాటం
- హర్కులైన జర్నలిస్ట్ ప్రశ్నిస్తే ప్రతీకారంగా జైలుకు పంపుతున్న ప్రభుత్వం
- జులై లో జాతీయ వాద జర్నలిస్ట్ శక్తి ప్రదర్శన : కప్పర ప్రసాద రావు
- జూలైలో జాతీయ వాద జర్నలిస్టుల బలమేందో హైదరాబాదులో చూపిస్తాం
- కేంద్ర మంత్రి అమిత్ షాను సీఎం రేవంత్ రెడ్డిని ఆహ్వానిస్తాం
- మన సమస్యలను మనమే పరిష్కరించుకుందాం



**జయభేరి, మేడ్చల్, ఏప్రిల్ 18:**

జాతీయ వాద జర్నలిస్టు శక్తి ప్రదర్శన హైదరాబాదులో చేయాలని తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో తీర్మానించారు. రాష్ట్రంలో



జర్నలిస్టుల హక్కుల కోసం కేవలం తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ మాత్రమే పోరాటం చేస్తుందని మిగతా యూనియన్లు వారి సొంత ప్రయోజనాల కోసం ప్రకులాడుతారన్నారు. తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ మేడ్చల్ మల్కాజిగిరిలో ఏర్పాటు చేసిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో నూతనంగా గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షునిగా రామకృష్ణ కార్యదర్శిగా వేణుగోపాల్ రెడ్డి అక్రిడేషన్ సమన్వయ కమిటీ కన్వీనర్ గా వక్కల వెంకటేష్ సలహాదారునిగా సత్యం వీరమల్లు రాష్ట్ర మహిళా కన్వీనర్ గా దేవరకొండ లావణ్య కో కన్వీనర్ గా పి సునీత సావనీర్ కమిటీ కన్వీనర్ గా కపిలవాయి రవీందర్ కో కన్వీనర్ గా అశోక్ ఎనుకబడ్డారు ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు కప్పర ప్రసాదరావు మాట్లాడుతూ.. తెలంగాణ కోసం కొట్లాడిన జర్నలిస్టులకు కేసిఆర్ నట్టేట ముంచితే రేవంత్ రెడ్డి అదే బాటలో ప్రయాణిస్తున్నారనేది మంచి పద్ధతి కాదన్నారు.

ప్రెస్ అకాడమీ చైర్మన్ జర్నలిస్టులు గా ఎవరిని గుర్తించాలని అనడం హాస్యాస్పదంగా ఉందని ఇన్ని రోజులు కలిసి పనిచేసిన వారందరూ జర్నలిస్టులు లాగా కనిపిస్తలేరని అన్నారు. కెసిఆర్ ప్రభుత్వానికి జోకేటోలకే పదవులు వచ్చాయని రేవంత్ రెడ్డి వారిని ప్రోత్సహించడం మంచి పద్ధతి కాదని కెసిఆర్ పై పోరాటం చేసిన ఏ ఒక్క జర్నలిస్టుకు రేవంత్ రెడ్డి న్యాయం చేయలేదన్నారు. తెలంగాణ వచ్చిన నాటినుండి జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు అని పూరిస్తూనే ఉన్నారని అవి నేటికీ అందని ద్రాక్ష లాగే మారాయి అన్నారు. బిపిఎల్ కింద ఇచ్చే ప్లాట్లకు అక్రిడేషన్ తో సంబంధం ఏమని అక్రిడేషన్ కార్డు ఉంటేనే జర్నలిస్టుగా గుర్తిస్తాం అనడం కరెక్ట్ కాదన్నారు.

ప్రభుత్వం పత్రికలకు చేసిన ABCD కేటాయింపే వారికి ఇష్టం వచ్చినట్టు చేశారు అన్నారు. జూలైలో జర్నలిస్టుల బలం ఏందో హైదరాబాద్ వేదికగా చూపిస్తామని దానికి కేంద్ర మంత్రి హామిచ్చాను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆహ్వానిస్తామన్నారు. జర్నలిస్టులపై జరుగుతున్న దాడులు జరిగిన అన్యాయాలను కేంద్రం రాష్ట్రం దృష్టికి తీసుకువచ్చి జర్నలిస్టులకు న్యాయం చేసేందుకు తెలంగాణ జర్నలిస్టు యూనియన్ ముందువరుసలో ఉండి పోరాటం చేస్తుందన్నారు దీనికి అన్ని జిల్లాల నుండి ప్రాతినిధ్యం వహించాలని జర్నలిస్టుల సమస్యలను జర్నలిస్టుల పరిష్కరించుకోవాలని పిలుపునిచ్చారు. జర్నలిస్టులకు హెల్త్ కార్డులు పెన్షన్లు ఇండ్ల స్థలాలు వారి పిల్లలకు ఉచిత విద్య రైల్వే పాసులు టోల్ గేట్ ఫీజు లాంటి సమస్యలు రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు పరిష్కరించేలాగా ఈ సభ ఉండ బోతుందన్నారు ఈ కార్యక్రమంలో ఐఎఫ్డబ్ల్యూజే జాతీయ ఉపాధ్యక్షులు పెద్దాపురం నరసింహ కార్యదర్శి భరత్ కుమార్ శర్మ ఐఎఫ్డబ్ల్యూజే వర్కింగ్ కమిటీ మెంబర్ కపిలవాయి రవీందర్ తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బింగి స్వామి ఉపాధ్యక్షులు రాజమౌళి గౌడ్ కార్యదర్శులు బాబురావు దశరథ్ మేడ్చల్ మల్కాజ్గిరి అధ్యక్షులు వల్లపు శ్రీనివాస్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు దేవరంపల్లి అశోక్ మెదక్ జిల్లా అధ్యక్షులు రామయ్య యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు షానూర్ బాబా రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ప్రశాంత్ రెడ్డి గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి సాయి సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి ఈసీ మెంబర్ పశుపతి సాగర్ శీను గుడాల శేఖర్ బాలచంద్రం వివిధ జిల్లాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎడ్యుకేషన్ హబ్ లో తొలగిన త్రాగునీటి సమస్య


- మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి చొరవతో పరిష్కారం
- ప్రభుత్వ నిధులతో రెండు బోర్ల తవ్వకం
- పుష్కలంగా నీరు పడటం పట్ల విద్యార్థుల హర్షం

**జయభేరి, గజ్వేల్, ఏప్రిల్ 18 :**



గజ్వేల్ ఎడ్యుకేషన్ హబ్ లో గత కొన్ని నెలలుగా నెలకొన్న త్రాగునీటి సమస్యకు పరిష్కారం లభించింది. గత రెండేళ్లుగా ఎడ్యుకేషన్ హబ్ లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు తాము ఎదుర్కొంటున్న నీటి సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తెచ్చినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. కోట్లాది రూపాయలు వెచ్చించి ఏర్పాటు చేసిన బాలికల విద్యాసౌదంలో వివిధ కళాశాలలు, వసతి గృహాలు కొనసాగుతుండగా, నీటి సమస్య తీవ్ర రూపం దాల్చగా స్పందించే వారు కరువయ్యారు. ఈ క్రమంలో విద్యార్థులు, ఎడ్యుకేషన్ హబ్ యాజమాన్యం తాము ఎదుర్కొంటున్న నీటి సమస్యను మూడు రోజుల క్రితం మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి దృష్టికి తెచ్చారు. దీంతో వెంటనే స్పందించిన ఆయన శుక్రవారం బాలికల ఎడ్యుకేషన్ హబ్ ప్రాంతంలో రెండు బోర్లు వేయించారు.

ఈ క్రమంలో బోర్ల నుండి పుష్కలంగా నీరు రావడంతో విద్యార్థులు, ఎడ్యుకేషన్ హబ్ యాజమాన్యం హర్షం వ్యక్తం చేస్తూ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కరుణాకర్ రెడ్డి, నర్సింహారెడ్డి, డాక్టర్ వహీద్, యాదగిరి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్ష కార్యదర్శులు మొనగారి రాజు, రాములు గౌడ్, నేతలు సమీర్, సుఖేందర్ రెడ్డి, రేగొండ గౌడ్, లక్ష్మారెడ్డి, గుంటూకు శ్రీనివాస్, శివారెడ్డి, జహీర్, శ్రీనివాస్ రెడ్డి, అస్గర్, రమేష్ గౌడ్, గాడిపల్లి శ్రీనివాస్, సురేష్, నేత నాగరాజు, అజహర్, డప్పు గణేష్, చెప్యాల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.


ప్రెస్ నోట్

తెలంగాణా ప్రభుత్వం తీసుకున్న స్లాట్ బుకింగ్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ గజ్వేల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ పరిధిలోని దస్తావేజు లేఖరులు శనివారం బంద్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వల్ల ఎంతో మంది దస్తావేజు లేఖరులు వారి వద్ద ఉపాధి పొందుతున్న మరి కొంత మంది రోడ్డున పడే పరిస్థితిని నేలకొంతున్నదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం రోజు నిర్వహించ బంద్ కార్యక్రామానికి ప్రజలు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు అందరూ తమకు మద్దతు పలకాలని కోరుకున్నారు.

ఇట్లు

దస్తావేజు లేఖరుల సంఘం

గజ్వేల్

Hameed
B. Vinod Kumar
B. Dhanunjaya ...
N. Bal Narsu
G. Praveen Kumar
Parushuram Reddy
Madhav Rao
Krishna
Mallesham
Sajeed
Narendar
Sathish
Prasad
Masood
Srinivas Goud

## స్లాట్ బుకింగ్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలి

- దస్తావేజు లేఖరుల సంఘం

**జయభేరి, గజ్వేల్, ఏప్రిల్ 18 :**

తెలంగాణా ప్రభుత్వం తీసుకున్న స్లాట్ బుకింగ్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ గజ్వేల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ పరిధిలోని దస్తావేజు లేఖరులు శనివారం బంద్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వల్ల ఎంతో మంది దస్తావేజు లేఖరులు వారి వద్ద ఉపాధి పొందుతున్న మరి కొంత మంది రోడ్డున పడే పరిస్థితిని నేలకొంతున్నదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం రోజు నిర్వహించె బంద్ కార్యక్రామానికి ప్రజలు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు అందరూ తమకు మద్దతు పలకాలని కోరుకున్నారు.

## పారిశ్రామిక ప్రాంతాల్లో భద్రతపై పరిశ్రమ ప్రతినిధులతో సమీక్ష సమావేశం

- ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్
- ప్రమాదాల నివారణకు కృషి -జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా

**జయభేరి, పరవాడ:**



అనకాపల్లి జిల్లా పారిశ్రామిక ప్రాంతాల్లో ముఖ్యంగా పరవాడ, అచ్యుతాపురం మరియు రాంబిల్లిలో గల ఫార్మా కంపెనీల్లో జరిగే ప్రమాదాల నివారణకు భద్రతా చర్యలపై మండల కేంద్రం అయ్యిన పరవాడలో గల ఎకోనో హోటల్‌లో శుక్రవారం సమీక్ష సమావేశం అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా నేతృత్వంలో నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాలోని 164 ఫార్మా మరియు ఇతర పరిశ్రమలకు చెందిన చైర్మన్లు, మేనేజింగ్ డైరెక్టర్లు, ప్లాంట్ నిర్వహణ అధికారులు, భద్రత అధికారులు, హెచ్.ఆర్.మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సమావేశానికి పరిశ్రమల ప్రతినిధులు, భద్రతాధికారులు, సంబంధిత శాఖల అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ విజయ కృష్ణన్ మాట్లాడుతూ గత ఘటనల నుండి పాఠాలు నేర్చుకొని భవిష్యత్‌లో ప్రమాదాలు జరుగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. కార్మికుల్లో అవగాహన పెంచేందుకు తగిన శిక్షణ ఇవ్వాలి.

అత్యవసర పరిస్థితుల్లో సమర్థవంతంగా స్పందించే వ్యవస్థలను అభివృద్ధి చేయాలి" అని సూచించారు. జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా మాట్లాడుతూ పరిశ్రమలు జిల్లాకు అభివృద్ధి, యువతకు ఉపాధి కల్పిస్తున్నాయి. భద్రతా ప్రమాణాలను పాటించడం ప్రతి పరిశ్రమ యొక్క బాధ్యత. ప్రమాదాల సమయంలో స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ ప్రకారం స్పందించి ప్రాణ, ఆస్తి నష్టాన్ని తగ్గించవచ్చు. సంబంధిత శాఖల మధ్య సమన్వయం ఎంతో కీలకం" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పరవాడ డిఎస్పీ విష్ణు స్వరూప్ జాయింట్ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ జె.శివశంకర్ రెడ్డి, బాయిలర్ ఇన్స్పెక్టర్,కె.వీరభద్రరావు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఈ.ఈ. పి.వి.ముకుందరావు, జిల్లా ఫైర్ ఆఫీసర్ ఆర్. వి.రమణ, డ్రగ్ ఇన్స్పెక్టర్ శ్రీ వి.అభిప్రియ, లేబర్ డిపార్ట్‌మెంట్ ఇంచార్జ్ అధికారి కె.వసంత రావు, పరవాడ సబ్ డివిజన్ డిఎస్పీ వి.విష్ణు స్వరూప్, పరవాడ ఇన్స్పెక్టర్ ఆర్. మల్లికార్జున రావు, అచ్యుతాపురం ఇన్స్పెక్టర్ ఎన్.గణేష్, రాంబిల్లి ఇన్స్పెక్టర్ సి.హెచ్. నరసింహారావు, ఎస్సైలు కృష్ణారావు రామారావు మరియు మహాలక్ష్మి పారిశ్రామిక భద్రతా అధికారులు, స్థానిక పోలీసులు, పరిశ్రమల సేఫ్టీ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.



## జాతీయ స్థాయి బాక్సింగ్ పోటీలలో సంస్కృతి గ్లోబల్ స్కూల్ విద్యార్థి




**జయభేరి, పరవాడ:**

స్కూల్ గేమ్స్ వారి ఆధ్వర్యంలో మచిలీపట్నం లో 27/10/24 న జరిగిన రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీలలో బంగారు పతకం సాధించిన సంస్కృతి గ్లోబల్ స్కూల్ విద్యార్థి ఎన్. ఎమ్. హరిన్ ఈ నెల 30 నుండి ఢిల్లీ లో జరుగు జాతీయ స్థాయి పోటీలలో పాల్గొనుచున్నారని పాఠశాల ప్రిన్సిపాల్ ఎన్. సీతాలక్ష్మి తెలిపారు. ఢిల్లీలో చలి కారణంగా కొన్ని నెలలు పాటు ఈ పోటీలు వాయిదా అయ్యాయని గుర్తు చేశారు. క్రీడాకారుడు హరిన్ ను కోచ్ అమర్నాథ్, అన్నపూర్ణలని సంస్కృతి గ్లోబల్ స్కూల్ చైర్మన్ పి. సూర్యనారాయణ రెడ్డి, సీఈఓ కె. నిశాంత్ అభినందనలు తెలుపుతూ జాతీయ స్థాయి పోటీలలో రాణించలని ఆశభావం వ్యక్తం చేశారు.

# ఉప ఎన్నికల బరిలో కవిత


✍ జయభేరి, కరీంనగర్, ఏప్రిల్ 18:

పార్టీ మారితే పవర్ వస్తుందనుకున్న ఎమ్మెల్యేలను అనర్హత వేటు టెన్షన్ వెంటాడుతోంది. వేటు పడితే మాత్రం ఉప ఎన్నిక జరగడం ఖాయం. అయితే ఓ నియెజకవర్గంలో బై ఎలక్షన్ వస్తే మాత్రం ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత రంగంలోకి దిగబోతున్నారనే చర్చ ఇప్పుడు జోరందుకుంది. పార్టీ క్యాడర్ సైతం కవిత పోటీ చేయాలని డిమాండ్ చేస్తోందట.అదే జరిగితే కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల కంటే..వారిద్దరి మధ్య జరిగే బై ఎలక్షన్ పోరు తెలంగాణ రాజకీయాలను మరింత హీటెక్కించడం ఖాయంగా కన్పిస్తోంది. ఇంతకీ అనర్హత వేటు లిస్టులో ఉన్న ఆ ఎమ్మెల్యే ఎవరు? ఎమ్మెల్సీ కవిత పోటీ చేస్తే సిట్టింగ్ సీటు దక్కుతుందా? ఇంతకీ కవిత పోటీకి దిగాలని కోరుతున్న ఆ నేత ఎవరు? వాచ్ దిస్ స్టోరీ.కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు ఇప్పుడు బై ఎలక్షన్ టెన్షన్ పట్టుకుంది.



తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన కొత్తలో జగిత్యాల బీఆర్ఎస్ ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కండువాను మార్చేశారు. బీఆర్ఎస్ పార్టీకే కాదు.. ఎమ్మెల్సీ కవితకు వీర విధేయుడిగా ఉన్న సంజయ్ కుమార్ పార్టీ మారుతాడని ఎవరూ ఊహించ లేదు. ఐతే ఎమ్మెల్యేల పార్టీ మార్పును సవాల్‌గా తీసుకున్న బీఆర్ఎస్ సుప్రీంకోర్టులో కేసు వేసింది. దీనిపై ప్రస్తుతం సుప్రీం ధర్మాసనం విచారిస్తోంది. దీంతో సంజయ్‌కు బై ఎలక్షన్ టెన్షన్ పట్టుకుందట. ఎందుకంటే ఓ వైపు బీఆర్ఎస్ నుంచి విమర్శలు రోజురోజుకి తీవ్రతరం అవుతుంటే..మరో వైపు కాంగ్రెస్ నాయకులు సంజయ్ రాకను ఇప్పటికీ బహిరంగంగానే వ్యతిరేకిస్తున్నారు..అంతేకాదు జగిత్యాలలో మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి సంజయ్‌కి అస్సలు పొసగడంలేదనేది బహిరంగరహస్యం. అధిష్టానం ఇద్దరి మధ్య రాజీకుదర్చాలని ప్రయత్నించినా జీవన్ రెడ్డి మాత్రం వెనక్కి తగ్గడంలేదటఇలాంటి పరిస్థితుల్లో జగిత్యాలలో ఉప ఎన్నిక వస్తే పరిస్థితి ఏంటనే టెన్షన్‌లో సంజయ్ ఉన్నారని లోకల్ టాక్.

2014 ఎన్నికల్లో జగిత్యాలలో బీఆర్ఎస్ తరపున పోటీచేసిన సంజయ్..కాంగ్రెస్ అభ్యర్థి జీవన్ రెడ్డి చేతిలో ఓడిపోయారు. ఆ తర్వాత 2018 ఎన్నికల్లో గెలిచారు. అయితే సంజయ్ గెలుపు కోసం కవిత అంత కష్టపడినా చివరకు సంజయ్ కాంగ్రెస్ పార్టీలో చేరాడు. దీంతో పార్టీ మారిన సంజయ్ ని ఓడించి రివేంజ్ తీసుకోవాలనుని కవిత భావిస్తున్నట్లు లోకల్ టాక్.సుప్రీంకోర్టు తీర్పుతో ఒకవేళ ఉప ఎన్నికలు వస్తే..జగిత్యాల నియోజకవర్గంలో తాను పాదయాత్ర చేసి కవితను గెలిపించుకుంటామని ఎమ్మెల్సీ రమణ చేసిన వాఖ్యలు ఇప్పుడు చర్చనీయంశంగా మారాయి. ఇప్పటికిప్పుడు ఉప ఎన్నిక వస్తే..జగిత్యాలలో కవిత, సంజయ్ ప్రత్యర్థులుగా నిలబడతారనే టాక్ విన్పిస్తోంది.అయితే సంజయ్ రాకను వ్యతిరేకించిన మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి...బై ఎలక్షన్లో సంజయ్ కి సపోర్ట్ చేస్తారా? లేదా అనేది ఆసక్తికరంగా మారనుంది. జీవన్ రెడ్డి గురించి తెలిసిన వారు మాత్రం ఖచ్చితంగా సపోర్ట్ చేయరంటూ ఓపెన్ గానే చెప్తేస్తున్నారంట. ఒకవేళ ఉప ఎన్నికల్లో జీవన్ రెడ్డి తనకే అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేస్తే మాత్రం సంజయ్ పరిస్థితి రెంటికి చెడ్డ రేవడిలా మారే అవకాశం ఉంది.ఇదిలా ఉంటే జగిత్యాలలో ఎమ్మెల్యే సంజయ్ పార్టీ మారినా.. కవిత అనుచరులు, పార్టీ క్యాడర్ మాత్రం అలానే ఉన్నారు. జగిత్యాల అభ్యర్థిగా కవిత రంగంలోకి దిగితే వార్ వన్ సైడే అంటోంది గులాబీ దళం. నాడు సంజయ్ గెలుపు కోసముమ్మర ప్రచారం చేసిన కవిత... ఇప్పుడు తన గెలుపు కోసం ఏ రేంజ్ లో ప్రచారం చేస్తారో ఊహించుకోండి అంటున్నాయట పార్టీ శ్రేణులు. ఒకవేళ బై ఎలక్షన్స్ వస్తే జగిత్యాల జగడం రసవత్తరంగా మారనుంది



# సింగరేణి కొత్త చరిత్ర

✍ జయభేరి, హైదరాబాద్, ఏప్రిల్ 18:

ఒడిశాలో సింగరేణి నైనీ బొగ్గు బ్లాక్ ప్రారంభమైంది. 13 దశాబ్దాల చరిత్రలో తొలిసారిగా ఇతర రాష్ట్రంలోకి సింగరేణి సంస్థ అడుగుపెట్టింది. ఇప్పటి వరకు తెలంగాణ రాష్ట్రం వరకే పరిమితమై బొగ్గు గనులు నిర్వహిస్తున్న సింగరేణి ఇప్పుడు నైనీ బొగ్గు బ్లాక్ ద్వారా ఇతర రాష్ట్రాల్లోకి అడుగుపెట్టినట్లు అయింది. ఇదోక ఒక చరిత్రాత్మక ఘట్టంగా అధికారులు పేర్కొన్నారు.2016 మే నెలలో ఈ గనిని కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ సింగరేణికి కేటాయించింది. అన్ని రకాల అనుమతులు సాధించినప్పటికీ... తవ్వకం ప్రారంభించడానికి తొమ్మిదేళ్ళ సుదీర్ఘ కాలం నిరీక్షించాల్సి వచ్చింది. ఇటీవలే కాలంలో ప్రభుత్వం ఈ తవ్వకాల విషయంలో మరింత దృష్టి పెట్టడంతో లైన్ క్లియర్ అయిపోయింది.డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో అధికారులు ఒడిశా రాష్ట్రంలో ప్రత్యేకంగా పర్యటించి.. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రితోనూ, సంబంధిత అధికారులతోనూ సంప్రదింపులు జరిపారు. గని ప్రారంభానికి మార్గం సుగమం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ వల్ల సింగరేణికి అతిపెద్ద బొగ్గు బ్లాక్ లభించింది. తద్వారా వార్షిక అధికోత్పత్తి సాధనకు మార్గం సుగమమై సంస్థ ఆర్థిక పటిష్టతకు దోహదపడనుంది. సింగరేణి సంస్థ చరిత్రలో మొదటిసారి బయటి రాష్ట్రంలో బొగ్గు తవ్వకాలు ప్రారంభించడం అభినందనీయమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. దాదాపు 136 ఏళ్లుగా తవ్వకాలు సాగిస్తూ రాష్ట్రానికి వెలుగులు పంచుతున్న తెలంగాణ సింగరేణి... రాష్ట్రం బయట ఒడిశాలోని నైనీ బొగ్గు బ్లాకులో తవ్వకాలు ప్రారంభించి భవిష్యత్తు తరాలకు బంగారు బాటలు వేసిందని పేర్కొన్నారు.సింగరేణి కోసం ప్రజా ప్రభుత్వం తీసుకుంటున్న ప్రత్యేక చొరవ వల్లే తొలిసారి దేశంలోని ఇతర రాష్ట్రంలోనూ బొగ్గు గనిని ప్రారంభించడం సాధ్యమైందని వ్యాఖ్యానించారు. ఇది మా ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని అన్నారు. ఒడిశాలోని అంగుల్ జిల్లాలోని నైనీ గని ప్రారంభించడం ద్వారా సింగరేణి కొత్త శకానికి నాంది పలికిందని ముఖ్యమంత్రి ఒక సందేశంలో పేర్కొన్నారు.నైనీ బొగ్గు గనులకు అన్ని అనుమతులు సాధించి అందులో తవ్వకాలు ప్రారంభించిన చారిత్రక ఘట్టం సాకారం కావడం తెలంగాణ ప్రజలందరికీ గర్వకారణమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణకు మణిమకుటంగా, వేలాది కార్మిక కుటుంబాలకు జీవనాధానంగా నిలుస్తున్న సింగరేణి సంస్థ అభివృద్ధికి... విస్తరణకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి...సింగరేణి సంస్థకు అభినందనలు తెలియజేశారు.



# మామిడిని దెబ్బతీసిన అకాల వర్షాలు

✍ జయభేరి, వరంగల్ ఏప్రిల్ 18:

ఉమ్మడి వరంగల్ జిల్లా మామిడి రైతులను అకాల వర్షాలు కోలుకోలేని దెబ్బ తీశాయి. వీచిన ఈదురుగాలులకు ఉమ్మడి జిల్లాలోని చాలా చోట్ల మామిడి కాయలు రాలిపోయాయి. పంట చేతికొచ్చే సమయంలో కాయలన్నీ నేలరాలడంతో అన్నదాతలు తీవ్రంగా నష్టపోవాల్సి వచ్చింది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వందల ఎకరాల్లో మామిడి కాయలు నేలరాలగా.. అధికారులు పంట నష్టంపై వివరాలు సేకరించే పనిలో పడ్డారుమామిడి తోటలు ఉమ్మడి వరంగల్ జిల్లాలో దాదాపు 34 వేల ఎకరాల్లో ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. ఇందులో అత్యధికంగా మహబూబాబాద్ జిల్లాలోనే ఎక్కువ శాతం మామిడి తోటలు ఉన్నాయి. ఈ జిల్లాలో మొత్తంగా 14,560 ఎకరాల మేర మామిడి తోటలు ఉండగా, హనుమకొండ, వరంగల్ జిల్లాల్లో 9,600, జనగామ జిల్లాలో 6,700, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 1,500, ములుగు జిల్లాలో 750 ఎకరాల పైగా మామిడి తోటలు విస్తరించి ఉన్నాయి. ఏటా పూత పూసింది మొదలు.. కాయలు కోతకు వచ్చే వరకు మామిడి రైతులు పెట్టుబడి రూపంలో రూ.25 వేల నుంచి రూ.30 వేల వరకు ఖర్చు చేస్తున్నారు. అయినా వాతావరణ పరిస్థితులు అనుకూలించక పూత రాలడం, అకాల వర్షాలు, వడగండ్ల వానలు దిగుబడిని చాలావరకు దెబ్బ తీస్తున్నాయి. ఫలితంగా ఏటా మామిడి రైతులకు నష్టాలే మిగులుతుండగా, ఈసారి కూడా పరిస్థితి అలాగే ఉందని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కనీసం పెట్టుబడులు కూడా చేతికి వచ్చే పరిస్థితి లేదని వాపోతున్నారు ఇప్పటికే మామిడి పంట్ల సీజన్ నడుస్తుండటంతో చాలా చోట్లా కాయలు కోతకు వచ్చాయి. ఈ క్రమంలోనే నాలుగైదు రోజుల కిందట ఉమ్మడి జిల్లాలోని మహబూబాబాద్, జనగామ, వరంగల్ జిల్లాల్లో పంటలు దెబ్బతిన్నాయి. ఇందులో ప్రధానంగా కోతకు వచ్చిన మామిడి కాయలు రాలాయి. ఇదిలాఉంటే మంగళవారం అర్థరాత్రి కురిసిన ఈదురుగాలుల వానకు నష్టం మరింత ఎక్కువైంది. ప్రధానంగా మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలతో పాటు హనుమకొండ జిల్లాలోని పరకాల, నడికూడ, శాయంపేట మండలాల్లో కురిసిన వర్షానికి చాలాచోట్ల మామిడి పంటలు దెబ్బతిన్నాయి. చెట్లకు ఉన్న కాయలన్నీ నేలరాలడంతో అన్నదాతల్లో ఆందోళన వ్యక్తం అవుతోంది.ఉమ్మడి వరంగల్ జిల్లాలో మంగళవారం అర్ధరాత్రి వీచిన ఈదురు గాలులు, భారీ వర్షాలకు చాలా చోట్లా పంటలు దెబ్బతిన్నాయి. పరకాల, శాయంపేట, ఆత్మకూరు, నడికూడ మండలాల్లో నష్ట తీవ్రత ఎక్కువగా ఉంది. చాలా చోట్లా కోతకు వచ్చిన వరి నేలవాలగా, కల్లాల్లో ఆరబోసిన వడ్లు తడిసి ముద్దయ్యాయి. ఇక మొక్కజొన్న కూడా నేలవాలగా, మామిడి తోటల్లో చాలావరకు కాత నేలరాలి తీవ్ర నష్టం వాటిల్లింది. దీంతో అన్నదాతలు దిక్కుతోచని స్థితిలో పడ్డారు. కాగా పంట నష్టంపై నివేదిక తయారు చేసేందుకు వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు ఫీల్డ్ విజిట్ చేస్తున్నారు. ఎక్కడెక్కడ.. ఏఏ పంటలు.. ఎంత మేర దెబ్బతిన్నాయో రిపోర్ట్ తయారు చేస్తున్నారు. నివేదికను ప్రభుత్వానికి పంపిస్తామని ఆఫీసర్లు చెబుతుండగా, నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని అన్నదాతలు వేడుకుంటున్నారు.

# ఆర్ ఎస్ బ్రదర్స్ షో రూమ్ ను ప్రారంభించిన ఎంపి, ఎమ్మెల్యే

✍ జయభేరి, విజయవాడ:

విజయవాడ బీసెంట్ రోడ్ లో నూతనం గా ఏర్పాటు చేసిన ఆర్. ఎస్ బ్రదర్స్ షో రూమ్ ప్రారంభోత్సవం జరిగింది. *ఆర్. ఎస్ బ్రదర్స్ షో రూమ్ ప్రారంభోత్సవం సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు జ్యోతి ప్రజ్వలన చేసారు. ఎంపి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వ్యాపారస్తులకు అండగా ఉంటుంది వ్యాపారాలు బాగా జరిగితే ఎంతో మందికి ఉపాధి లభిస్తుందని అన్నారు. *ఆర్. ఎస్ బ్రదర్స్ షో రూమ్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు.

# నిరుపేదల జీవితాల్లో మార్పు తీసుకురావడమే మా ప్రజా ప్రభుత్వ లక్ష్యం

- సూక్ష్మసేద్యం పరికరాలు (పైపులు,స్ప్రింక్లర్స్) పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

✍ జయభేరి, దేవరకొండ :



దేవరకొండ పట్టణ పరిధిలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో తెలంగాణ రాష్ట్ర ఉద్యాన, పట్టు పరిశ్రముల శాఖ వారు ఏర్పాటు చేసిన సూక్ష్మసేద్యం పరికరాలు (పైపులు,స్ప్రింక్లర్స్) పంపిణీ కార్యక్రమంలో పాల్గొని,మంజూరు అయిన లబ్ధిదారులకు సూక్ష్మసేద్యం పరికరాలు (పైపులు,స్ప్రింక్లర్స్) లను పంపిణీ చేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజా పాలనలో భాగంగా వ్యవసాయం, విద్య, వైద్యానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇచ్చిందని అన్నారు. రైతులు పైపులు,స్ప్రింక్లర్ ను సద్వినియోగం చేసుకొని, ఆర్థికంగా ఎదగాలని కోరారు. ఏకకాలంలో రెండు లక్షల రూపాయల వరకు రైతు రుణమాఫీ చేసిన ఘనత ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ది అని అన్నారు. ప్రతి రైతుకు లబ్ధి చేకూర్చే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలు ఉన్నాయని ,వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సన్నరకం వడ్లకు క్వింటాకు 500రూపాయలు బోనస్ ఇచ్చి ప్రభుత్వం రైతులకు ప్రోత్సహిస్తుంది అని అన్నారు. రైతులు పండించిన పంట ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రంలోనే ధాన్యం విక్రయించాలని, దళారులకు నమ్మి మోసపోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారి రవి నాయక్ ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మండల పార్టీ అధ్యక్షులు,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, వర్కింగ్ ప్రెసిడెంట్, కోశాధికారులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, మాజీ కో ఆప్షన్ సభ్యులు, కార్యకర్తలు,లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ మెడికల్ ఏజెన్సీ షాప్ ప్రారంభం

- దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

✍ జయభేరి, దేవరకొండ :



దేవరకొండ పట్టణంలోని డిండి రోడ్డు, గ్రామీణ బ్యాంక్ ప్రక్కన హనుమాన్ మెడికల్ ఏజెన్సీ షాప్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై,హనుమాన్ మెడికల్ ఏజెన్సీ షాప్ ను ప్రారంభించి, షాప్ యజమానికి శుభాకాంక్షలు తెలిపిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్. రామాంజనేయులుఇందిరమ్మ (దేవాక్ష, రేవాక్ష) వారి షాపును ఎమ్మెల్యే ప్రారంభించినారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నాణ్యమైన మందులు ఇచ్చి వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకోవాలన్నారు. వినియోగదారుల ను చిరు నవ్వుతో పలకరిస్తూ వారి అభిమానాన్ని చూరగొనలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కామల్ల వెంకటయ్య గౌడ్, మాజీ ఎంపీపీలు బిక్కు నాయక్, గోవింద్ యాదవ్,సర్వయ్య యాదవ్,మండల పార్టీ అధ్యక్షులు కృష్ణయ్య,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర్ రావు, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ, సీనియర్ నాయకులు పాప నాయక్, సురేందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ వెంకటయ్య,యువ నాయకులు వాక్డావత్ రమేష్ నాయక్,కృష్ణమూర్తి,ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ కో ఆప్షన్ సభ్యులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పరవాడ మండల టీడీపీ పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం

- ముఖ్య అతిధులుగా వైజాగ్ ఎంపీ ఎంశ్రీ భరత్, నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ గండి బాబ్జి

✍ జయభేరి, పరవాడ:



పరవాడ మండలంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయం గొర్లివాణిపాలెంలో శుక్రవారం తెలుగు దేశం పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవమునకు ముఖ్యఅతిథిగా విశాఖపట్నం ఎంపీ ఎం భరత్, వైజాగ్ పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు పెందుర్తి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ గండి బాబ్జి చేతులు మీదగా ఘనంగా ప్రారంభోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విశాఖపట్నం ఎంపీ భరత్ మాట్లాడుతూ.. టీడీపీ పార్టీ నియమాలకి అందరూ కట్టుబడి ఉండాలని రోబోయే రోజుల్లో కూటమి ప్రభుత్వం రాష్ట్రమును అన్ని విధాలుగా అభివృద్ధి పధంలో నడిపించడానికి కృషి చేస్తుందని అన్నారు. నియోజకవర్గం ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే గండి బాబ్జి మాట్లాడుతూ.. పరవాడ మండలంలో పార్టీ కార్యాలయం ఏర్పాటు చెయ్యడం టీడీపీ పార్టీకి ఉన్న బలానికి నిదర్శనం అని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాలలో టీడీపీ పార్టీ విజయకేతనం చేసే విధంగా అందరు కష్ట పడాలని పార్టీలో ప్రతి ఒక్క కార్యకర్తకి న్యాయ్యం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయుకులు మాజీ జడ్పీటీసీ పయిల జగన్నాధరావు,మాజీ ఎంపీపీ మాసవరపు అప్పలనాయుడు, పార్టీ అధ్యక్షుడు వియ్యపు చిన్న, తాణం సర్పంచ్ కన్నూరు దేవి వెంకటరమణ, గండి వంశీ దీప్, గొర్లివానిపాలెం ఎంపీటీసీ గొర్లి శ్రీనివాస్, పరవాడ టీడీపీ నాయుకులు పయిల రామ చంద్రావు, మండలంలో అన్ని గ్రామాల టీడీపీ నాయుకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# భూమనపై కేసు



✍ జయభేరి, తిరుమల, ఏప్రిల్ 18:

టీటీడీ గోశాలలో గోవులు మృతి చెందినట్లు భూమన కరుణాకర్ రెడ్డి అసత్య ప్రచారం చేస్తున్నారంటూ మండిపడ్డారు తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి సభ్యుడు, భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకుడు భానుప్రకాష్ రెడ్డి. అర్థరహిత ఆరోపణలు చేశారని తిరుపతి జిల్లా పోలీస్ సూపరింటెండెంట్‌కు ఫిర్యాదు చేశారు. టీటీడీ గోశాలపై అసత్య ప్రచారం చేయడం ద్వారా కోట్లాది భక్తుల మనోభావాలు దెబ్బతీశారని భానుప్రకాష్ రెడ్డి తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ఫిర్యాదు మేరకు శ్రీవేంకటేశ్వర యూనివర్శిటీ పోలీస్ స్టేషన్‌లో భూమన కరుణాకర్ రెడ్డిపై భారత న్యాయసంహిత లోని సెక్షన్లు 353 (1), 299, ఐటీ చట్టంలోని సెక్షన్ 74 కింద కేసులు నమోదయ్యాయి.తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో ఉన్న గోశాలలో 3 నెలల్లోనే వందకు పైగా గోవులు అనుమానాస్పద స్థితిలో మృత్యువాత పడ్డాయని టీటీడీ పాలకమండలి మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి ఆరోపించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వరుసగా జరుగుతున్న ఈ గోమరణాల టీటీడీ దాచిపెట్టే ప్రయత్నం చేస్తోందంటూ భూమన ప్రశ్నించారు. దేశంలో గోవును అత్యంత పవిత్రమైన జంతువుగా హిందువులు పూజిస్తారు.. సకల దేవతలు కొలువైన గోమాతకు టీటీడీ గోశాలలో దారుణమైన పరిస్థితి దాపురించిందంటూ తీవ్ర విమర్శలు చేశారు. దీనిపై TDP రాష్ట్రశాఖ అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ స్పందించడం, భూమనకు సవాల్ విసరడంతో ఈ ఉదంతం మరో మలుపు తిరగింది. గోవుల మరణంపై భూమన కరుణాకర్ రెడ్డి చేసిన ఆరోపణలను నిరూపించేందుకు గోశాలకు రావాలనే సవాల్ విసిరారు పల్లా శ్రీనివాస్. దీనికి స్పందించిన భూమన కరుణాకర్ రెడ్డి గోశాలకు వెళ్లేందుకు సిద్ధపడడంతో దుమారం రేగింది. ఈ వ్యవహారంపై టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి పై కేసు నమోదు చేసినట్లు SVU సీఐ రామయ్య పేర్కొన్నారు. టీటీడీ గోశాలపై అసత్య ప్రచారం చేస్తూ మీడియాను తప్పుతోవ పట్టించారని, హిందువుల మనోభావాలు దెబ్బ తీశారని టీటీడీ పాలకమండలి సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశారు..ఈ మేరకు కేసు నమోదైనట్టు సీఐ రామయ్య వెల్లడించారు. టీటీడీ, అనుబంధ సంస్థలపై ఎలాంటి ఆధారాలు లేకుండా రాజకీయ ప్రయోజనాల కోసం అసత్య ఆరోపణలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం అని ఈ సందర్భంగా హెచ్చరించారు భానుప్రకాశ్ రెడ్డి. టీటీడీ బోర్డు సభ్యుడిగా SVU పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి అసత్య ఆరోపణలు చేస్తే కేసులు నమోదు చేసి తీరుతాం అని భానుప్రకాశ్ రెడ్డి అన్నారు. టీటీడీ గోశాలలో సహజంగా గోవులు మరణిస్తే దానా సరిగా పెట్టలేదని, బక్కచిక్కిపోయాయని అసత్య ప్రచారం భక్తుల్లోకి తీసుకెళ్లి టీటీడీ ప్రతిష్ట ను దిగజార్చే విధంగా ప్రయత్నించారని మండిపడ్డారు. హిందువుల మనోభావాలు దెబ్బతినేలా పత్రికల్లో రాయించుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హిందువుల మనోభావాలు దెబ్బతినేలా వ్యాఖ్యలు చేసిన టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి కఠినమైన చర్యలు తీసుకోవాలని ఎస్పీ ను కోరామని తెలిపారు.

# మోదీ దిష్టిబొమ్మ దగ్ధం

✍ జయభేరి, మేడ్చల్:


సోనియా గాంధీ,రాహుల్ గాంధీ లపై తప్పుడు కేసులు నమోదు చేస్తూ ఈడీ విచారణ పేరుతో మోదీ సర్కార్ కాంగ్రెస్ పార్టీ నాయకులపై కక్షపూరిత రాజకీయాలకు పాల్పడుతుందని ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు మండిపడ్డారు. దానికి నిరసనగా రామంతపూర్ లో కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో మోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీపై కక్షపూరితంగా వ్యవహరిస్తూ నెహ్రూ ఫ్యామిలీపై ఈర్ష్య పెంచుకొని ఇబ్బందులు పెట్టే ప్రయత్నం చేస్తున్నారు అని మండిపడ్డారు. రాజ్యాంగ నిర్మాణంలో కూడా కాంగ్రెస్ పార్టీ నాయకుల పాత్ర కీలకం అలాంటి చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీపై,నాయకులపై తప్పుడు ప్రచారం చేస్తూ,తప్పుడు కేసులు పెట్టే ప్రయత్నం చేయడం మోదీ ప్రభుత్వానికి తగదు.కాబట్టి ఇలాంటి ప్రయత్నాలను మానుకోవాలని హెచ్చరించారు.




## మానసిక దివ్యాంగులే నా సినిమా హీరోలు!

అమీర్‌ఖాన్ స్వీయ దర్శకత్వంలో రూపొందించిన 'తారే జమీన్ పర్' (2007) చిత్రం స్ఫూర్తివంతమైన కథాంశంతో ప్రేక్షకుల్ని మెప్పించింది. బాల్యంలో తలెత్తే డిస్లెక్సియా (చదవడం, అభ్యాసం తాలూకు వైకల్యం) అనే మానసిక రుగ్మత గురించి ఈ సినిమాలో చర్చించారు. 'తారే జమీన్ పర్' బాక్సాఫీస్ వద్ద విజయం సాధించడంతో పాటు దేశవ్యాప్తంగా అందరి ప్రశంసలందుకుంది. ఈ చిత్రానికి సీక్వెల్‌గా తెరకెక్కిన 'సితారే జమీన్ పర్' జూన్ 20న విడుదలకు సిద్ధమవుతున్నది. ఆర్.ఎస్.ప్రసన్న దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో అమీర్‌ఖాన్, జెనీలియా ప్రధాన పాత్రధారులు. స్పానిష్ చిత్రం 'ఛాంపియన్స్' ఆధారంగా తెరకెక్కించారు. మానసిక దివ్యాంగులతో కూడిన బాస్కెట్ బాల్ బృందం వరుసగా 12సార్లు జాతీయ ఛాంపియన్‌గా నిలవడమే ఈ చిత్ర ఇతివృత్తం. తాజా ఇంటర్వ్యూలో అమీర్‌ఖాన్ ఈ సినిమా గురించి ఆసక్తికరమైన విషయాలను వెల్లడించారు. విధివంచితుల జీవితాల్లో ఆశల్ని చిగురింపజేసేలా ఈ సినిమా ఉంటుందని తెలిపారు. 'ఇందులో మొత్తం పదిమంది హీరోలుంటారు. వారిలో కొందరు ఆటిజమ్ సమస్యతో, మరికొందరు వివిధ మానసిక వైకల్యాలతో బాధపడుతుంటారు. మానసిక దివ్యాంగులైన నటులతో పాటు వివిధ వైకల్యాలతో సతమతమవుతున్న వ్యక్తులు ఈ సినిమాలో నటించారు. వారి సహజమైన నటన హృదయాల్ని కదిలిస్తుంది' అని చెప్పారు.

## పాన్ ఇండియా లెవల్‌లో మోహన్‌లాల్ దృశ్యం3..!




మలయాళంలో 'దృశ్యం' ఫ్రాంచైజీ ఓ సంచలనం. ఇప్పటివరకూ ఈ ఫ్రాంచైజీలో రెండు సినిమాలొచ్చాయి. ఈ ఫ్రాంచైజీ ఇతర భాషల్లోనూ రీమేక్ అయ్యి.. ప్రతి భాషలోనూ భారీ విజయాలను అందుకుంది. ఆ విధంగా దేశవ్యాప్తంగా 'దృశ్యం ఫ్రాంచైజీ' ఓ సెన్సేషన్. ఏదేమైనా ఈ క్రెడిట్ పూర్తిగా మాతృకల దర్శకుడైన జీతూ జోసఫ్‌కే దక్కుతుంది. ప్రస్తుతం జీతూ 'దృశ్యం 3' తెరకెక్కించే పనిలో ఉన్నారు. ఈ సినిమా కూడా ఇతర భాషల్లో రీమేక్ అవ్వడం ఖాయం అని అందరూ అనుకుంటున్న తరుణంలో.. 'దృశ్యం 3'ని రీమేక్ చేయాలని చూస్తున్న ఇతర భాషలకు చెందిన మేకర్లందరి ఉత్సాహానికీ హీరో మోహన్‌లాల్ అడ్డుకట్ట వేశారు. మలయాళంలో రూపొందుతున్న 'దృశ్యం 3' ఈ దఫా పానిండియా స్థాయిలో విడుదల కానుంది. అన్ని భాషల్లోనూ ఇక హీరో మోహన్‌లాలే. దర్శకుడు జీతూ జోసఫ్పే. మలయాళంలో వందకోట్లు, హిందీలో రెండొందల కోట్లు, ఇతర భాషలన్నీ కలిసి ఓ రెండొందల కోట్లు.. ఇలా రమారమీ ఓ అయిదొందల కోట్లకు టార్గెట్ పెట్టారు హీరో మోహన్‌లాల్.



## ఆమె గుడి కాదు..

బాలీవుడ్ బ్యూటీ ఊర్వశి రౌతేలా గురించి చెప్పక్కర్లేదు. ఇప్పుడిప్పుడే వరుస ఆఫర్స్ అందుకుంటూ మంచి ఫాలోయింగ్ సొంతం చేసుకుంటుంది. తెలుగు, హిందీ భాషలలో వరుసగా స్పెషల్ సాంగ్స్ చేస్తూ క్రేజ్ సంపాదించుకుంటుంది. ఈ క్రమంలోనే తన మాటలతో వివాదాల్లో చిక్కుకుంటుంది. తాజాగా ఆమె చేసిన వ్యాఖ్యలపై అర్చకులు మండిపడుతున్నారు. ఇంతకీ ఏం జరిగిందంటే.. తన పేరు మీద ఓ ఆలయం ఉందని.. బద్రీనాథ్ కు ఎవరైనా వెళ్తే అక్కడ పక్కనే ఉన్న తన ఆలయాన్ని సందర్శించండి అంటూ ఊర్వశి రౌతేలా కామెంట్స్ చేసిన సంగతి తెలిసిందే. నటి ఊర్వశీ అందరిని తప్పుదోవ పట్టిస్తున్నారని.. ఇది మంచి పద్దతి కాదని హెచ్చరిస్తున్నారు. ఇటీవల ఓ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఊర్వశీ మాట్లాడుతూ.. " ఉత్తరాఖండ్ లో నా పేరు మీద ఓ ఆలయం ఉంది. బద్రీనాథ్ కు ఎవరైనా వెళ్తే పక్కనే ఉన్న నా ఆలయాన్ని సందర్శించండి. ఢిల్లీ యూనివర్సిటీలోనూ నా ఫోటోకు పూలమాలలు వేసి నన్ను దండమమాయి అని పిలుస్తారు. ఈ విషయం తెలిసి నేను ఆశ్చర్యపోయాను. దీనిపై చాలా వార్త కథానాలు కూడా వచ్చాయి. మీరంతా వాటిని చదవచ్చు" అంటూ చెప్పుకొచ్చింది. దీంతో ఆమె చేసిన వ్యాఖ్యలపై అక్కడి అర్చకులు సీరియస్ అయ్యారు. బద్రినాథ్ సమీపంలోని బామ్నిలో ఊర్వశీ పేరుతో ఆలయం ఉన్న మాట నిజమేనని.. కానీ ఆ గుడికి, నటికి ఎలాంటి సంబంధం లేదని అన్నారు.



## మోస్ట్ క్రేజీ హీరోయిన్..

ప్రస్తుతం సోషల్ మీడియాలో ఓ హీరోయిన్ చైల్డ్ హుడ్ ఫోటో తెగ ఆకట్టుకుంటుంది. చిన్నప్పుడే అవార్డులు అందుకున్న ఈ అమ్మడు.. ఇప్పుడు వరుస ఆఫర్స్ అందుకుంటుంది. తెలుగులో ఇప్పుడిప్పుడే ఫాలోయింగ్ సంపాదించుకుంటున్న ఈ అమ్మడు మరెవరో కాదు.. నభా నటేష్. నన్ను దోచుకుందువటే సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది. ఆ తర్వాత బ్యాక్ టూ బ్యాక్ సినిమాలతో అందరి దృష్టిని ఆకర్షించింది. కానీ వరుస సినిమాలు చేసిన సక్సెస్ మాత్రం అందుకోలేకపోయింది. అదే సమయంలో పూరి డైరెక్షన్లో నటించింది. పూరి జగన్నాథ్ దర్శకత్వంలో ఇస్మార్ట్ శంకర్ సినిమా ఆఫర్ అందుకుంది. ఈ మూవీ భారీ విజయాన్ని అందుకున్నప్పటికీ ఆ తర్వాత మాత్రం వరుస ఫ్లాపులతో నెట్టుకొచ్చింది. కెరీర్ మంచి ఫాంలో ఉండగానే ప్రమాదానికి గురయ్యింది. దీంతో కొన్నాళ్లపాటు సినిమాలకు గ్యాప్ ఇచ్చిన ఈ బ్యూటీ.. ఇప్పుడిప్పుడే తిరిగి సినిమాల్లోకి ఎంట్రీ ఇస్తుంది. ఇటీవలే డార్లింగ్ మూవీతో అడియన్స్ ముందుకు వచ్చింది. కానీ ఆ మూవీ సైతం నిరాశపరిచింది. ప్రస్తుతం నిఖిల్ సిద్ధార్థ్ సరసన స్వయంభు మూవీలో నటిస్తుంది. అలాగే సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటూ నెట్టింట నిత్యం ఏదోక పోస్ట్ చేస్తుంది. తాజాగా ఈ అమ్మడు చీరకట్టులో ఉన్న ఫోటోస్ తెగ వైరలవుతున్నాయి.



## నిజమైన హంతకుడు ఎవరు?

నవీన్‌చంద్ర హీరోగా నటిస్తున్న చిత్రం 'బ్లైండ్ స్పాట్'. రాకేష్‌వర్మ దర్శకుడు. మ్యాంగో మీడియా పతాకంపై రామకృష్ణ వీరపనేని నిర్మించారు. బుధవారం ట్రైలర్‌ను విడుదల చేశారు. ఓ హత్య విషయంలో పోలీస్ పరిశోధన నేపథ్యంలో ట్రైలర్ ఉత్కంఠగా సాగింది. నిజమైన హంతకుడు ఎవరు? అనే ఉత్సుకతను పెంచింది. నవీన్‌చంద్ర మాట్లాడుతూ 'సీట్ఎడ్జ్ థ్రిల్లర్ ఇది. స్క్రీన్‌ప్లే చాలా కొత్తగా ఉంటుంది. ఇలాంటి పాత్ర చేయడం ఛాలెంజింగ్‌గా అనిపించింది' అన్నారు. రొటీన్ మర్డర్ మిస్టరీ కథలకు భిన్నంగా ఈ సినిమాను తెరకెక్కించామని, ప్రేక్షకులకు ఆద్యంతం ఉత్కంఠకు గురిచేస్తుందని దర్శకుడు రాకేష్ తెలిపారు. రాశీసింగ్, అలీరెజా, రవివర్మ, గాయత్రి భార్గవి తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: శ్రీరామ్ మద్దూరి, రచనదర్శకత్వం: రాకేష్‌వర్మ.

Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com